స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ANDHRA PATRIKA
Regd No. H/HD. 231
తెలుగు

ఆంధ్రపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

సంపుటం: 76 సంచిక: 343 | హైదరాబాదు శనివారం 17-3-90 | పుటలు: 8 వెల: 1-30 పైసలు (విమానంద్వారా సర్వత్రా పది పైసలు అదనం)



శాసనసభకు రాష్ట్రబడ్జెట్ సమర్పిస్తున్న ఆర్థికశాఖమంత్రి శ్రీ కె. రోశయ్య

196 కోట్ల లోటు | విద్యుత్‌కు 436 కోట్లు

పన్నుపోటులేని మేటి బడ్జెట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16:

కొత్త పన్నులేమీ లేకుండా ఆర్థిక మంత్రి శ్రీ కె.రోశయ్య 196 కోట్ల 56 లక్షల రూపాయల లోటుతో 1990-91వ సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్‌ను శుక్రవారంనాడు శాసనసభలో ప్రవేశపెట్టారు.

1990-91 సంవత్సరంలో రెవెన్యూపద్దుకింద 325 కోట్ల ఒక లక్ష రూపాయల లోటుండగలదని అంచనా. ఈ సంవత్సరం అన్ని పద్దుల కింద లావాదేవీలను బట్టి 60 కోట్ల 13 లక్షల రూపాయల లోటు వుంటుందని అంచనా. అంచనా వేసిన ప్రారంభలోటు 136 కోట్ల 43 లక్షల రూపాయలు లెక్కలోకి తీసుకుంటే 1990-91 సంవత్సరం 196 కోట్ల 56 లక్షల రూపాయలుగా అంచనా వేసినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు.

45 పేజీలుగల బడ్జెట్ పాఠం చదవడానికి ఆయనకు సుమారు గంటసేపు పట్టింది.

లోటుపట్ల సభ్యులు ఆందోళన చెందగలరన్న విషయాన్ని ప్రస్తావిస్తూ కేంద్ర సహాయం ఏమేరకు వుంటుందో ఖరారుకావడం, మార్కెట్ అప్పులు, రుణాల వంటి కొన్ని పరిణామాల దృష్ట్యా ఈ లోటును తగుమాత్రంగా తగ్గించవచ్చునని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

కన్‌సైన్‌మెంట్ పన్ను విధించడానికి అవసరమైన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం 1990-91 సంవత్సరంలో తీసుకురాగలదని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నదని, ఇందులో రాష్ట్రాలకు వాటాలభిస్తుందని ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రస్తుత పన్ను విధానాన్ని హేతుబద్ధం చేయాలని, వాణిజ్య పన్నులశాఖ, ఎక్సైజ్ శాఖ, రెవెన్యూ శాఖ, రవాణాశాఖవంటి ప్రధాన పన్ను వసూలు శాఖల పనితీరును మెరుగుపరచాలని అభిలషిస్తున్నామని, బకాయిల వసూళ్లకుగల పటిష్టమైన విధానాలను కూడా మేము గట్టిగా పరిశీలిస్తున్నామని ఆయన చెప్పారు.

1989-90లో 146 కోట్ల 28 లక్షల రూపాయల రెవెన్యూ లోటుండగలదని అయినా పేశారని, అయితే సవరించిన అంచనాల ప్రకారం ఈ సంవత్సరంలో 357 కోట్ల 10 లక్షల రూపాయల రెవెన్యూ లోటు వుంటుందని ఆయన వివరించారు. అమ్మకం పన్ను వసూళ్లు అనుకున్నమేరకు జరగకపోవడం, ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించిన సహాయకార్యక్రమాలకు జరిగిన ఖర్చు, ఉద్యోగులకు పెన్షన్ కాలంలో సెలవు జీతం ఇవ్వడానికైన అనుకోని ఖర్చు వంటివి సవరించిన అంచనాలలో లోటు పెరగడానికి గల ప్రధాన కారణాలని ఆయన వివరించారు.

ఈ సంవత్సరంలో 184 కోట్ల 42 లక్షల లోటుండగలదని మొదట్లో అంచనా వేసినప్పటికీ సంవత్సరం మొత్తంమీద లావాదేవీలను బట్టి 103 కోట్ల 23 లక్షల రూపాయల లోటు తేలవచ్చును. ప్రణాళికా పెట్టుబడిని 1400 కోట్ల నుంచి 1251 కోట్ల 22 లక్షలు రూపాయలకు తగ్గించడం, చిన్న మొత్తాల పొదుపు పథకం ద్వారా పెద్ద ఎత్తున వసూళ్లు జరగడం ఈ లోటు తగ్గడానికి కారణాలని అన్నారు. ప్రారంభంలో వున్న 33 కోట్ల 20 లక్షల రూపాయల లోటు లెక్కలోకి తీసుకుంటే 1989-90వ సంవత్సరం మొదట్లో అంచనా వేసినట్లు 230 కోట్ల 39 లక్షల రూపాయల లోటుతో కాక 136 కోట్ల 43 లక్షల రూపాయల లోటుతో ముగుస్తుందని భావిస్తున్నామని ఆయన చెప్పారు.

ప్రాధాన్యతగల బడ్జెట్

1989 నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో అశేష ప్రజానీకం ఆమోదం పొందిన ప్రస్తుత ప్రభుత్వం ప్రథమ బడ్జెట్ ఇదని, అంతేకాక ఎనిమిదవ ప్రణాళికలో ప్రథమ సంవత్సరం బడ్జెట్‌కూడా ఇదేనని శ్రీ రోశయ్య తెలిపారు.

రాష్ట్రం దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచాలనే ప్రయత్నం ఈ బడ్జెట్‌లో వున్న మరో విశేషమని ఆయన చెప్పారు.

అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది మాసాలలో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక పరమైన ఇబ్బందులను పరిశీలించి విశ్లేషించడానికి కృషి చేశామని ఆయన అన్నారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఆరోగ్యవంతం చేసే విధంగా దీర్ఘకాలిక ప్రాతిపదికపై సంస్కరణలు చేపట్టడానికి చాలినంత సమయం తమకు లభించలేదని, దీనికితోడు ఒక విధమైన అనిశ్చిత వాతావరణంలో 1990-91 సంవత్సరపు బడ్జెట్‌ను రూపొందించవలసి వచ్చిందని ఆయన చెప్పారు.

ఇన్ని అవాంతరాలు, అవరోధాలు వున్నప్పటికీ బడ్జెట్ ప్రతిపాదనలనన్నింటినీ 1990-91 సంవత్సరంలో కార్యరూపంలోకి తేవాలన్న దృఢసంకల్పంతో అవసరమైన జాగ్రత్తలన్నీ తీసుకొని ఎంతో శ్రద్ధతో బడ్జెట్‌ను రూపొందించామని ఆయన పేర్కొన్నారు.

ఇరిగేషన్, విద్యుత్‌రంగాలకు పెద్దపీట

1990-91 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యుత్, ఇరిగేషన్ రంగాలకు కేటాయింపులను బాగా పెంచారు. 1989-90 సంవత్సరంలో విద్యుత్ రంగానికి 275 కోట్ల రూపాయలు పెట్టుబడిని ఉద్దేశించగా 1990-91 సంవత్సరంలో పెట్టుబడిని 436 కోట్ల రూపాయలకు పెంచారు. అంతకుముందు

(మిగతా 2 వ పేజీలో)

బడ్జెట్ ప్రసంగం పూర్తిపాఠం లోపలి పేజీల్లో....

గద్దెదిగిన దేవీలాల్

న్యూఢిల్లీ, మార్చి 16:

ఉప ప్రధాని, కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ దేవీలాల్ శుక్రవారం తమ పదవికి రాజీనామాచేశారు.

ఆయన తన రాజీనామా పత్రాన్ని శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్‌కు సమర్పించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న జనతాదళ్ అధ్యక్షపదవికిగాని, పార్లమెంటరీ బోర్డు చైర్మన్‌గా గానీ శ్రీ దేవీలాల్ నియమితులయ్యే అవకాశాలున్నాయని అభిజ్ఞవర్గాలు పేర్కొన్నాయి.

ఇటీవల మెహంలో జరిగిన హింసాకాండలో దేవీలాల్ పుత్రుడు, హర్యానా ముఖ్యమంత్రి శ్రీ చౌతాలాచేసిన నిర్వాకం, ఆతదుపరి ఈ అంశంపై జనతాదళ్‌లో వచ్చిన విభేదాలు శ్రీ దేవీలాల్ రాజీనామాకు కారణమని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

రేపో, మాపో పన్నులు తప్పవు!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16:

పేదప్రజల సంక్షేమ కార్యక్రమాలకు ప్రస్తుత బడ్జెట్ ఉపయోగపడేలాలేదని పలువురు ప్రతిపక్షనాయకులు విమర్శించారు.

శుక్రవారం మధ్యాహ్నం ఆర్థికమంత్రి శ్రీ కె. రోశయ్య శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రసంగంపై పలువురు ప్రతిపక్షసభ్యులు విమర్శలు చేశారు.

శాసనసభలో ప్రతిపక్షనాయకులు శ్రీ ఎన్.టి. రామారావు మాట్లాడుతూ బడ్జెట్‌లో పనలేదని, పనరులన్ని గతంలో తెలుగుదేశం ప్రభుత్వం తెచ్చిపెట్టినవే నని ఆయన అన్నారు. ప్రపంచబ్యాంక్ అంటారే తప్ప ప్రభుత్వం ఏమి సమకూర్చిందో తెలియపర్చలేదని ఆయన విమర్శించారు. పేదవారి సంక్షేమం కోసం, కార్మికసంక్షేమం, విధవల పెన్షన్ గురించి బడ్జెట్‌లో పొందుపరచకపోవడం విచారకరమని ఆయన అన్నారు.

మహిళలకు ఏ విధమైన అభ్యుదయ కార్యక్రమాలు చేపట్టబోతుంది కూడా బడ్జెట్‌లో లేదని శ్రీ ఎన్.టి.ఆర్ అన్నారు.

రాష్ట్రాభివృద్ధికి వ్యవసాయం అని ఒప్పుకుంటూకూడా వ్యవసాయ అభివృద్ధికి, ప్రకృతివైపరీత్యాలు సంభవించినపుడు తీసుకోవలసిన సంక్షేమచర్యలగురించి ప్రస్తావించలేదని ఆయన అన్నారు.

గాంధేయులమని చెప్పుకునే ఈ ప్రభుత్వం గాంధేయ సిద్ధాంతం ప్రకారం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిగురించి బడ్జెట్‌లో పొందుపర్చలేదని ఆయన విమర్శించారు. బలహీనవర్గాల వారికి తగు రక్షణ కల్పిస్తాం అంటూనే బలహీనవర్గాల వారికి గృహాలను నిర్మించి వారి దగ్గర నుంచి వసూళ్లు చేస్తాం అంటున్నారని ఆయన అన్నారు. అంటే ప్రభుత్వం ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో వుందని అర్థమవుతోందని ఆయన అన్నారు.

భూస్వామ్యపెట్టుబడిదారీవర్గాల ప్రయోజనంకోసం ఈ బడ్జెట్ చేసినట్లుగా వుందని ఆయన విమర్శించారు. కరువు, వీడు ప్రాంతాల ప్రజలనుకూడా గమనించలేదని దీనివల్ల స్పష్టమవుతోందని ఆయన అన్నారు.

విద్యావిధానం గురించికూడా బడ్జెట్‌లో ప్రస్తావించలేదని ఆయన అన్నారు.

పరిశ్రమలు పెట్టే ఔత్సాహికులకు 25 కోట్లు ఇస్తాం అన్నారు. కాని ఎవరికి ఇచ్చేది స్పష్టం చేయలేదని, నిస్సహాయులకు ఇస్తారా లేదా అని చెప్పకపోవడం విచారకరమని ఆయన అన్నారు. వాళ్ల సాంప్రదాయం ప్రకారం ఎవరికి ఇస్తారో అందరికీ తెలిసిన విషయమేనని శ్రీ ఎన్.టి.ఆర్. అన్నారు. బడ్జెట్‌ను అస్పష్టంగా ప్రవేశపెట్టడంలో ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటో అర్థంకావడంలేదని లేదా అవగాహనలేక అలా ప్రవేశపెట్టారా అని శ్రీ ఎన్.టి. ఆర్. అన్నారు.

ప్రస్తుతబడ్జెట్‌లో అంతా ప్రపంచ

(మిగతా 2 వ పేజీలో)

బల్లగుద్దిచెబుతున్నా! బలహీనులంకాము!

న్యూఢిల్లీ, మార్చి 16:

కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం బలహీనమైనది, త్వరలో నిర్లయాలు తీసులేనిదీ అంటూ ప్రతిపక్షం చేసిన ఆరోపణలను ప్రధాని శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ శుక్రవారం లోక్‌సభలో ఖండించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే చర్చకు సమాధానమిస్తూ పార్లమెంటు ఉభయసభలలో ప్రసంగిస్తూ లోక్‌పాల్ ప్రసారభారతి బిల్లులు, భోపాల్ గ్యాస్ బాధితులకు తాత్కాలిక సహాయం మంజూరు బోఫోర్స్ కుంభకోణంపై ఎ ఫ్.ఐ.ఆర్ దాఖలు చేయడం, అంతర్రాష్ట్ర, జాతీయ సమగ్రత మండలుల ఏర్పాటు మొదలైన అంశాలు ప్రస్తావించారు.

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఈ కార్యక్రమాలు చేపట్టిందని, సమీప భవిష్యత్తులో కూడా అనేక కార్యక్రమాలు ప్రారంభించబోతోందని ప్రధాని అన్నారు. శుక్రవారం ఉదయం కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎ.ఎస్.గాడ్గిల్ చేసిన వ్యాఖ్యపై ఆయన ఈ విధంగా ప్రతిస్పందించారు. ప్రభుత్వ సామర్థ్యాన్ని ప్రతిపక్షం అనుమానిస్తున్నట్లయితే భవిష్య ప్రణాళికలను ఒక కంట గమనించవచ్చని ఆయన అన్నారు. రు.10వేల సహాయ రుణాలు, యాజమాన్యంలో కార్మిక భాగస్వామ్యం మొదలైన అంశాలను ఈ సందర్భంగా ఉటంకించారు.

అనేక విషయాలపై దేశవ్యాప్తంగా రాజకీయ ఏకాభిప్రాయం సాధించడం నేషనల్ ఫ్రంట్ రాజకీయాలకు చేసిన సేవ అని ప్రధాని చెప్పారు. ఈ కార్యక్రమంలో జతాదళ్‌కు మద్దతునిచ్చిన అన్ని రాజకీయపక్షాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తులకన్న సంఘటనలవల్ల ప్రభావితమైన రాజకీయాలతో దేశంలో ఒక క్రొత్త శకం ప్రారంభమైందని శ్రీ వి.పి.సింగ్ చెప్పారు. భారతీయ జనతా పార్టీ, వామపక్షాలు ప్రభుత్వంలో చేరలేదన్న సంగతిని సభకు గుర్తుచేస్తూ, అధికార పక్షంతో పిటిపాత్తు అంశాలు కార్యక్రమాలమీద ఆధారపడిదనడానికి ఇదే రజువు అని అన్నారు.

కాంగ్రెస్ తనపై "తత్తర"పడే మనిషి ముద్ర వేయడానికే తనే దెబ్బతిందని ప్రధాని వ్యాఖ్యానించారు. ప్రజలు సభలో తమను (కాంగ్రెస్‌వారిని) ఏవైపు వంపారో వారే గుర్తుంచుకోవాలని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

అభివృద్ధి పెరుగుదల రేటు యధాతథంగా కొనసాగేలా చూడడానికే తమ ప్రభుత్వం కట్టుబడివుందని ఆయన చెప్పారు. దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య ప్రధాన లక్ష్యంగా 8వ పంచవర్ష ప్రణాళిక రూపొదిద్దుకుంటోందని ప్రధాని తెలిపారు.

రాజీవ్‌గాంధీ ఆంతరంగికుడు, రాజకీయ చతురుడు ఆర్.కె. ధావన్‌తో చెన్నా ముసిముసినవ్వుల మంతనాలు

బడ్జెట్ లీక్ పై వాగ్యుద్ధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16:

బడ్జెట్ లీక్ అయిందంటూ ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కె. రోశయ్యపై తెలుగుదేశం సహా ఇతర ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన సభాహక్కుల ఉల్లంఘన నోటీసును శాసనసభ స్పీకర్ శ్రీ పి. రామచంద్రారెడ్డి త్రోసి పుచ్చారు. ఈ విషయంలో ప్రతిపక్ష సభ్యులు, అధికారపక్ష సభ్యులకు నడుమ తీవ్ర వాగ్యుద్ధం జరిగింది. లీక్ అవటానికి నైతిక బాధ్యతవహించి శ్రీ రోశయ్య మంత్రి పదవికి రాజీనామా సమర్పించానని తె.దే సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు ఇవ్వటంతో కొంతతడవు సభాకార్యక్రమాలకు అంతరాయం వాటిల్లింది.

అయితే బడ్జెట్ లీక్ అయిన విషయంపై తాను దర్యాప్తుకు ఆదేశించానని, నివేదిక అందగానే ఇవాళ సాయంకాలానికల్లా తగు చర్యలు తీసికుంటానని ముఖ్యమంత్రి డాక్టర్ మర్రిచెన్నారెడ్డి సభకు హామీ ఇచ్చారు.

జీరో అవర్ మొదలవగానే తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ నారావంద్రబాబు నాయుడు లేచి బడ్జెట్‌లీక్ విషయమై తాముచ్చిన సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఏమయిందని స్పీకర్‌ను అడగటంతో సభలో ఉద్రిక్తత, వాగ్వివాదాలు నెలకొన్నాయి.

శ్రీ చంద్రబాబునాయుడు నోటీసు విషయమై అడగ్గానే కాంగ్రెస్‌కు చెందిన డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి లేచి అది సభాహక్కుల ఉల్లంఘన క్రిందికిరాదని చెప్పారు. అప్పుడు శాసనసభావ్యవహారాల మంత్రి శ్రీ డి.కె. సమరసింహారెడ్డి జోక్యం కల్పించుకొని "అధ్యక్షా వాళ్ళు 148 నిబంధన క్రింద ప్రివిలేజ్ మోషన్ నోటీసిచ్చారు. ప్రస్తుతం అది మీ పరిశీలనలో వుంది కనుక 151 వ నిబంధన మేరకు దాని విషయం లోతులోకి వెళ్ళకూడదు సభ్యులు" అని చెప్పారు. ఈ తరుణంలో తెలుగుదేశం సభ్యులు లేచి పెద్దగా వాగ్వివాదానికి తలపడటంతో స్పీకర్ తనస్థానం నుండి లేచి నిలబడి కూర్చోవలసిందిగా సభ్యులను ఆదేశించారు.

తిరిగి శ్రీ చంద్రబాబు తానిచ్చిన నోటీసు విషయమై ప్రశ్నించారు. ఈ దశలో తె.దే. పార్టీకే చెందిన శ్రీ విద్యాధరరావు ప్రభృతులు కూడా లేచి నిలబడి ఏదో అనటం మొదలెట్టారు. అయితే స్పీకర్ తిరిగి తన స్థానంలోంచి

(మిగతా 3 వ పేజీలో)

అసలుదోషి అధికారి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16:

బడ్జెట్ లీక్ దెబ్బ మరోసారి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టినమాట వాస్తవమే అయినప్పటికీ దీన్ని లీక్‌చేసింది ఒక ఉన్నతాధికారి అని తెలుస్తోంది.

నిజానిజాల మాటను ప్రక్కన బెడితే- ఆర్థిక మంత్రిత్వశాఖలోని ఒక ఉన్నతాధికారే దీన్ని లీక్ చేశారని అసెంబ్లీ లాబీలో రాజకీయవర్గాలు పేర్కొంటూ ఆ ఉన్నతాధికారి పేరును ప్రస్తావిస్తున్నారు.

స్వీడన్ తొంటి చెయ్య

స్టాక్‌హోమ్, మార్చి 16:

బోఫోర్స్ ముడుపులకు సంబంధించి స్వీడిష్ ప్రభుత్వం దూపొందించిన ఆడిటర్స్ పూర్తి నివేదికను అందించాలన్న భారత ప్రభుత్వ అభ్యర్థనను స్వీడన్ తిరస్కరించింది.

స్వీడన్ విదేశీ వ్యాపారాల మంత్రి అనితో గ్రేడిన్ గురువారం స్వీడన్ పార్లమెంట్‌లో ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ నివేదిక డాక్యుమెంట్‌ను స్వీడిష్ నేషనల్ బాంక్ సహయంతో ఆడిటర్ రూపొందించారని ఆమె చెప్పారు.

బోఫోర్స్ 14 కోట్ల డాలర్ల కంట్రాక్టును పొందేందుకు 5 కోట్ల డాలర్లను ముడుపులుగా చెల్లించిందని వచ్చిన ఆరోపణలపై ఈ నివేదికలో తగిన సమాచారం కూడా లేదని ఆమె అన్నారు.

పర్యావరణ పరిరక్షణే 'ప్రాణం'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16:

అధిక జనాభా, వాతావరణ కాలుష్యం, అడవుల నరికివేత మొదలైన సమస్యలు ప్రస్తుతం ప్రపంచాన్నే పట్టిపీడిస్తున్నాయని ఆటమిక్ ఎనర్జీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎమ్.ఆర్.శ్రీనివాసన్ అన్నారు. 'సర్వేవల్ 2000' అన్న అంశంపై నగరంలో బి.ఎమ్.బిర్లా సైన్స్ సెంటర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సింపోసిజంలో ఆయన ప్రారంభోపన్యాసం చేస్తూ వేదకాలం నుండి అధిక జనాభాకు ప్రోత్సాహం లభించిందని అన్నారు.

అమృతం సాధించైనా అమరత్వం పొందాలనుకున్న మానవుడు కనీసం దీర్ఘకాల జీవనంకోసం కృషి చేశాడని చెప్పారు. మనిషి 10 వేల సంవత్సరాలక్రితం వ్యవసాయం చేయడం నేర్చినప్పుడు 50 లక్షలనుండి కోటివరకు వున్న జనాభా 1750లో పారిశ్రామిక విప్లవం బ్రిటన్‌లో ప్రారంభమైనప్పుడు 80 కోట్లకు చేరుకొందని అన్నారు.

ఈ సంవత్సరం అంతానికి ఇది 500 కోట్లు దాటే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. కారల్‌మార్క్స్‌తోసహా సాంప్రదాయం మార్క్సిస్టు అందరూ అధికజనాభాను ఒక సమస్యగా పరిగణించలేదని శ్రీ శ్రీనివాసన్ చెప్పారు. జనాభా పెరిగేకొద్దీ మానవులు శాకాహారంమీద ఆధారపడక తప్పదని, అందుకే భారత్ జనాభాకు అధికంగా ఆహారం సరఫరా చేయగలుగుతోందని అన్నారు. మాంసం అధికంగా వినియోగించే పశ్చిమ దేశాలలో పరిస్థితి ఇందుకు భిన్నంగా వుందని చెప్పారు. ప్రతి సంవత్సరం ఒక ఆస్ట్రేలియాలో వున్నంత జనాభా అధికంగా చేరుతోందని వివరించారు.

జీవజాతుల వైవిధ్యం, పర్యావరణ సమస్యలను ప్రస్తావిస్తూ ఎరువుల వినియోగం పక్షులుకుకూడా ఆహారంకొరత ఏర్పడతోందని, చివరకు కొన్ని అదృశ్యమైపోతున్నాయని శ్రీ శ్రీనివాసన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొద్దుటే లేస్తే పక్షుల కిలకిలారావాలు వినబడని పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు.

అసలు ఖర్చులేకుండా కట్టెలు దొర్కుతున్నందున బొగ్గు వినియోగంకోసం అడవులను ధ్వంసం చేస్తున్నారని ఆయన చెప్పారు. భారత్‌లో పర్యావరణం 20 శాతం మాత్రమే విద్యుత్‌ను వినియోగిస్తున్నాయని అంటూ అణువిద్యుత్తే ప్రత్యామ్నాయమని శ్రీ శ్రీనివాసన్ చెప్పారు.

ఉపేంద్ర, ధావన్‌ల నామినేషన్లుదాఖలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16:

ఈ నెల 29న రాజ్యసభకు జరిగే ఎన్నికల్లో పోటీచేసేందుకు కేంద్ర సమాచార ప్రసారశాఖ మంత్రి శ్రీ పి. ఉపేంద్ర, శ్రీ ఆర్.కె. ధావన్ ప్రభృతులు ఇవాళ నామినేషన్లు దాఖలు చేశారు.

శ్రీ ఉపేంద్ర తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా, శ్రీ ధావన్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్లను దాఖలుచేశారని శాసనసభా కార్యదర్శి శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి తెలిపారు.

శ్రీయుతులు తిక్కవరపు చంద్రశేఖర రెడ్డి, ఎం.ఎం. హాషిం కూడా కాంగ్రెస్ అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన వారిలో ఉన్నారని శ్రీ కృష్ణమూర్తి తెలిపారు.

శ్రీ ఉపేంద్ర నామినేషన్‌ను పది మంది తెలుగుదేశం శాసనసభ్యులు బలపరిచారు. కాగా ఆయన నామినేషన్ దాఖలుచేసే సమయంలో మిత్రపక్షాల సభ్యులెవరూ హాజరుకాకపోవటం విశేషం.

ఇది ఇలావుండగా శ్రీ ధావన్ చేవెళ్ల నియోజకవర్గంలోనూ, శ్రీ చంద్రశేఖర రెడ్డి ఖైరతాబాద్ నియోజకవర్గంలోనూ, శ్రీ హాషిం ఆసీఫ్‌నగర్ నియోజకవర్గంలోను, శ్రీ ఉపేంద్ర సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఓటర్లుగా తమ పేర్లను నమోదుచేసుకున్నారు.

ఉపేంద్ర సరే! రెండో దెవరు!?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16:

రాష్ట్రంనుంచి రాజ్యసభకు జరగనున్న ద్వైవార్షిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ పోటీ చేసే రెండు స్థానాలలో మొదటి స్థానానికి కేంద్ర ప్రసార సమాచార శాఖల మంత్రి శ్రీ పి.ఉపేంద్ర పోటీ చేయడానికి తెలుగుదేశం పార్టీ పార్లిట్‌బ్యూరో తన ఆమోదాన్ని తెలియజేసింది.

శుక్రవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు నివాసగృహంలో జరిగిన పొలిట్‌బ్యూరో సమావేశం రాజ్యసభ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల ఎంపిక విషయాన్ని చర్చించారు.

మిత్రపక్షాల సహకారం మద్దతుతో రాజ్యసభకు రెండవ అభ్యర్థిగా కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థినే నిలబెట్టాలని ఈ సమావేశంలో మెజార్టీ సభ్యులు సూచించినట్లు తెలిసింది.

రాజ్యసభకు తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావును పోటీ చేయవలసిందిగా ఈ సమావేశంలో కొందరు ప్రతిపాదించినట్లు తెలిసింది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్(ఐ) పార్టీ ప్రభుత్వం అధికారంలో వున్న దృష్ట్యా జాతీయ రాజకీయాలలో కీలకమైన పాత్ర వహించాలని శ్రీ ఎన్.టి.ఆర్‌కు కొందరు ఈ సమావేశంలో సూచించినట్లు తెలిసింది.

రాజ్యసభకు పోటీ చేయడంవల్ల శ్రీ ఎన్.టి.ఆర్ విముఖత చూపినట్లు తెలిసింది.

రాజ్యసభకు రెండవ అభ్యర్థిగా జనతాదళ్‌నాయకుడు శ్రీ కైపాల్ రెడ్డి పేరు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. రాజ్యసభలో తెలుగుదేశంపార్టీ బలంపడిపోతున్న దృష్ట్యా రెండవ అభ్యర్థిగా తెలుగుదేశంపార్టీ అభ్యర్థిని నిలబెట్టాలని ఈ సమావేశంలో పలువురు కోరినట్లు తెలిసింది.

గతంలో సి.పి.ఎంకు చెందిన శ్రీ మోటూరు హనుమంతరావును మిత్రపక్షాల అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ రాజ్యసభకు ప్రతిపాదించి విజయానికి దోహదపడిన దృష్ట్యా ఈసారి రాజ్యసభ రెండవ స్థానానికి తెలుగుదేశంపార్టీ అభ్యర్థి వుండాలని పలువురు ఈ సమావేశంలో పట్టుపట్టినట్లు తెలిసింది.

మిత్రపక్షాలతో సంప్రదించిన తరువాత మాత్రమే పార్టీ అభ్యర్థి పేరును ప్రకటించాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.

ప్రతిపక్షాల నోటీసుతోసివేత

నిండుసభలో 'మానభంగ' పర్వం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 16

నగరంలో ఎమ్మెల్యే హాస్టళ్ళలో గతంలో మానభంగాలు జరిగాయన్న ప్రస్తావన శుక్రవారంనాడు శాసనసభలో రభసకు దారితీసింది రెవెన్యూ, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీ డి కె సమరసింహారెడ్డి ఈ విషయాన్ని సభలో ప్రస్తావించినప్పుడు ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ సభ్యులు తీవ్ర అభ్యంతరాన్ని లేవదీశారు ఈ సందర్భంగా స్పీకర్ శ్రీ పి రామచంద్రారెడ్డి తెలుగుదేశం పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎం రఘుమారెడ్డి మధ్య- తీవ్ర వాగ్వివాదం జరిగింది

మంత్రి శ్రీ డి కె సమరసింహారెడ్డి ఎమ్మెల్యే హాస్టళ్ళలో గతంలో మానభంగాలు జరిగాయన్న వాళ్ళవల్ల తెలుగుదేశం పార్టీతోపాటు మిగిలిన ప్రతిపక్ష పార్టీ సభ్యులు కూడా తీవ్ర ఆగ్రహాన్ని నిరసనను వ్యక్తం చేశారు

మంత్రి చేసిన ఈ వ్యాఖ్యలవల్ల దాదాపు 30 నిమిషాలపాటు సభలో ఉధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర వాగ్వివాదాలు జరిగాయి

స్పీకర్ శ్రీ పి రామచంద్రారెడ్డి పలు సార్లు ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేసినప్పటికి మంత్రి చేసిన వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగించాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు

మంత్రి ఇటువంటి వ్యాఖ్యలు చేయకుండా సభను సక్రమంగా నిర్వహించడానికి సహకరించవలసిందిగా స్పీకర్ శ్రీ రామచంద్రారెడ్డి శాసనసభ వ్యవహారాల మంత్రికి విజ్ఞప్తి చేశారు

నగరంలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో దొంగతనాలు జరుగుతున్నాయని, దీనిపై ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నదని తెలుగుదేశం పార్టీ సభ్యుడు శ్రీ చిక్కాల రామచంద్రారావు అడిగిన అనుబంధ ప్రశ్నకు రెవెన్యూ, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీ డి కె సమరసింహారెడ్డి సమాధానం చెబుతూ, దొంగతనాలు ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఏమిటి ఎక్కడైనా జరగవచ్చు అంటూ, ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో దొంగతనాలు ఏమిటి, మానభంగాలు కూడా జరిగాయని అన్నారు

దీనికి ప్రతిపక్షపార్టీలు తీవ్ర అభ్యంతరం తెలిపారు

స్పీకర్ జోక్యం చేసుకుంటూ మంత్రి గారూ సభలో మీరు జోకులు రాసీయకండి అడిగినదానికి సమాధానం మాత్రమే చెప్పండని అన్నారు

అయినప్పటికి ప్రతిపక్షాలు లేచి తీవ్ర అభ్యంతరం చెప్పారు

స్పీకర్ మంత్రిని ఉద్దేశిస్తూ ప్రశ్నకు సంబంధించి సమాధానం మాత్రమే చెప్పండి, సభలో ఉద్రిక్త పరిస్థితికి అవకాశం ఇవ్వకండి అని అంటూ, నేను మంత్రి ఇచ్చిన సమాధానంతో సంతృప్తిని చెందలేదని అన్నారు

తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు, శ్రీ ఎం రఘుమారెడ్డి, శ్రీ ముద్దు కృష్ణమనాయుడు లేచి ఏదో చెప్పబోయారు స్పీకర్ జోక్యం చేసుకుంటూ సభలో నిన్నటి పరిస్థితికి అవకాశం ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు

శ్రీ రజబ్ ఆలీ (సిపిఐ) మాట్లాడుతూ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పలేదు ప్రశ్నకు సంబంధించిన సమాధానం చెప్పడానికే మంత్రి పరిమితం అవడం మంచిదని అన్నారు

మంత్రి శ్రీ సమరసింహారెడ్డి మాట్లాడుతూ "నేను అంతా సవివరంగా చెప్పాను గడచిన విషయాలను గుర్తుకు తెచ్చాను అంతే" అని అన్నారు

శ్రీమతి ఇ సీతారామమ్మ(తెదే) మాట్లాడుతూ పవిత్రమైన సభలో మానభంగం గురించి మంత్రి ప్రస్తావించడం మంచిదికాదని, దేవాలయంలాంటి సభలో ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మానభంగాలు జరుగుతున్నాయని అనడం అసభ్యకరంగా వున్నదని అన్నారు

మంత్రి శ్రీ సమరసింహారెడ్డి జోక్యం చెసుకుంటూ దీనికి తాను తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నానని, నా సమాధానం స్పష్టంగా ఉన్నదని, బాధ్యత ఏమిటో, బాధ్యతారహితమైనది ఏమిటో తనకు తెలుసునని అన్నారు

తెలుగుదేశంపార్టీ సభ్యులు అంతా లేచి మంత్రి చేసిన వ్యాఖ్యలను రికార్డులనుంచి తొలగించాలని కోరారు

స్పీకర్ శ్రీ రామచంద్రారెడ్డి జోక్యం చేసుకుంటూ మీరంతా మీ స్థానాల్లో కూర్చోండి మీరంతా లేచి నిలబడి చెప్పడానికి నేను అనుమతించను అని అన్నారు

తెలుగుదేశం పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎం రఘుమారెడ్డి, ఆ పార్టీ చీఫ్‌విప్ శ్రీ డి శివరామరాజు లేచి ఏదో చెబుతుండగా స్పీకర్ జోక్యం చెసుకుంటూ మీరు ఈ విధంగా అనవసరంగా లేచి మాట్లాడానికి నేను అనుమతించను అన్నారు

తె దే ఉపనాయకుడు శ్రీ రఘుమారెడ్డి స్పీకర్‌తో వాగ్వివాదానికి దిగారు

నా అనుమతి లేకుండా మీరు మాట్లాడకండి అని స్పీకర్ శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ రఘుమారెడ్డికి తీవ్రస్వరంతో విజ్ఞప్తి చేశారు

అయినప్పటికీ శ్రీ రఘుమారెడ్డి ఏదో చెబుతుండగా స్పీకర్ "ఐ డోన్ట్ అలౌవ్ యూ టూ స్పీక్, ప్లీజ్ సిడౌన్" (నేను మీకు మాట్లాడడానికి అనుమతించను, దయచేసి కూర్చోండి) అని అన్నారు

నాకు ఉన్న పరిమితులు ఏమిటో నాకు తెలుసు అని శ్రీ రఘుమారెడ్డి అని అన్నారు

స్పీకర్ శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ రఘుమారెడ్డి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది

తెలుగుదేశం పార్టి చీఫ్‌విప్ శ్రీ డి శివరామరాజు మాట్లాడుతూ మంత్రి స్పందించినదానికి మేము వివరణ అడుగుతున్నాం, ఎవరు ఎవరిని మానభంగం చేశారో చెప్పండి అని ప్రశ్నించారు

స్పీకర్ జోక్యం చేసుకుంటూ రెండు రోజుల నుంచి సభలో ఇదే పరిస్థితి నెలకొనివుంది పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధంగా ఎవరూ మాట్లాడవద్దని అన్నారు

మంత్రి శ్రీ సమరసింహారెడ్డి మాట్లాడుతూ నేను ఏమి మాట్లాడానో రికార్డులను తెప్పించి చూడండి నేను క్లుప్తంగానే సమాధానం చెప్పాను అని అన్నారు

స్పీకర్ జోక్యం చేసుకుంటూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో దొంగతనాల విషయంలో ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పండని మంత్రిని అడిగారు

ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జరిగిన దొంగతనాలపై ఫిర్యాదులు ఆయా సంబంధిత పోలీసు స్టేషన్‌లలో నమోదు అయ్యాయని, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని, సభ్యులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం చర్య తీసుకుంటుందని మంత్రి సమాధానంగా తెలిపారు

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు (తెదే) నగరంలో 25 వేల మంది దోపిడీ దొంగలు ఉన్నారని, నవంబర్, డిసెంబర్ నెలలలో ఎన్ని దొంగతనాలు జరిగాయి, ఎంత మొత్తం నగదును, ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని ప్రశ్నించారు

తొలుత మంత్రి శ్రీ సమరసింహారెడ్డి సమాధానం చెబుతూ, జంటనగరాలలో దొంగతనాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించామని, నగర శివారు ప్రాంతాలను కూడా గుర్తించి గస్తీ ఏర్పాటు చేశామని, పాత నేరస్థులపై నిఘా ఏర్పాటు చేశామని, 45 సంచార పోలీసు వాహనాలను నియమించామని తెలిపారు

1989 డిసెంబర్, 1990 జనవరి మాసాలలో నగరమున నెలకు 241 దొంగతనాలు నగరంలో నమోదు అయ్యాయని, కాగా గత 11 నెలలలో సగటున నెలకు 248 దొంగతనాల కేసులు నమోదు అయ్యాయని మంత్రి తెలిపారు

గుజరాత్‌కు చెందిన త్రిలోక్‌కుమార్ 14 మంది సభ్యులతో కూడిన అంతర్ రాష్ట్ర దొంగలముఠా కార్లను దొంగిలించడం, డ్రైవర్లను హత్య చేయడంలాంటి సంఘటనలకు పాల్పడిందని మంత్రి తెలిపారు

సభలో 'అన్న' ప్రత్యక్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 16

హుసేన్‌సాగర్‌లో మునిగిన తథాగతుడి విగ్రహం విషయమై మాట్లాడుతుండగా కాంగ్రెస్ సభ్యులు తనను అవహేళన చేశారని విసురుగా వెళ్ళిపోయిన ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎన్ టి రామారావు ఇవాళ మధ్యాహ్నం శాసనసభకు హాజరయ్యారు

నగరిలో పోలీసులు జరిపిన కాల్పుల విషయమై చర్చ జరుగుతున్న తరుణంలో శ్రీ రామారావు 11 50 నిముషాలకు సభలో ప్రవేశించారు శ్రీ రామారావు నిన్న కూడ సభకు హాజరుకాకపోవటంతో రాజకీయవర్గాల్లో ఆయన రాజ్యసభకు వెళ్ళనున్నట్లు వదంతులు చెలరేగాయి

విద్యుత్ సిబ్బంది ర్యాలీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 16

విద్యున్మండలి యాజమాన్య నిర్లక్ష్య, నిరంకుశ వైఖరికి నిరసనగా రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నేడు నగరంలో ప్రమ్మాండమైన ర్యాలీని నిర్వహించింది. ఛంబు, క్లాంపొండ్రుమండ్రి బయలుదేరిన ఈ ఊరేగింపు, రెండు గంటలపాటు ముందుకుసాగి "విద్యుత్ సౌధ" దగ్గరికి చేరింది ఈ ఊరేగింపులో రాష్ట్రవ్యాప్తంగా పదివేలమంది ఎలక్ట్రిసిటీ బోర్డు కార్మికులు పాల్గొన్నారు ఈ నెల 12నుండి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎస్ జంగయ్య విద్యుత్ సౌధ ముందు నిరాహారదీక్ష చేస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే ఈ యేడు జనవరి 24న విద్యుత్ బోర్డు చైర్మన్‌తో యూనియన్ సమావేశమైందనీ, అప్పుడు అంగీకరించిన విషయాలపై అర్జీదార్లు ఇవ్వనందున ఫిబ్రవరి 21 తేదీన విద్యుత్‌సౌధ ముందు కార్మికులు నిరసన తెలుపుతూ లంచ్ సమయంలో ఒక ప్రదర్శనకూడా నిర్వహించినట్లు తెలిసింది అయితే ఈ నెల 12 నుండి 'నిరాహారదీక్ష' చేయాలని సంకల్పించి, ఈ విషయం యాజమాన్యానికి తెలిసినా వారినుండి ఎలాంటి స్పందన రానందున నిరవధిక నిరాహారదీక్ష తప్పనిసరి అయిందని ఊరేగింపులో పాల్గొన్న ఒక కార్మికుడు తెలిపాడు రాష్ట్రం మొత్తంలో ఆఫీస్ స్టాఫ్ కాకుండా కేవలం కార్మికులు అర వైదు చేలు వున్నారు

ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరు, లైన్స్ నిర్మాణం తదితర పనులు కాంట్రాక్టర్లకు అప్పగించటంవల్ల పనిలో నైపుణ్యంలోపించి వినియోగదారులకు ఇబ్బందులు కలగటమే కాకుండా, విద్యుత్ బోర్డుకు కోట్ల రూపాయలు నష్టం కలుగుతున్నదని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సయ్యద్ ఇబ్రహీం తెలిపారు



రాజ్యసభకు నామినేషన్లు దాఖలుచేస్తున్న శ్రీ టి చంద్రశేఖరరెడ్డి, శ్రీ ఆర్ కె ధావన్

రేపో, మాపో పన్నులు తప్పవు!

(1వ పేజీ తరువాయి)

బ్యాంకు, ఆసియా బ్యాంకు వుల్యమేనని, అవికూడా తెలుగుదేశం ప్రభుత్వహయాంలో తెచ్చినవేనని ఆయన అన్నారు కాకినాడరేవు, బుద్ధవూర్లిమ ప్రాజెక్టులకు తెచ్చిన విధులేనని ఆయన అన్నారు గతాన్ని గుర్తుచేయడమే తప్ప ప్రస్తుతప్రభుత్వం చేసిందేమీలేదని శ్రీ ఎన్ టి ఆర్ విమర్శించారు సమాజాన్ని దృష్టిలో పెట్టుకొని పేదవారికి సహాయం చేసే విధంగా బడ్జెట్ రూపొందించలేదని, దీనివల్ల వరిగిందేమీలేదని ఆయన అన్నారు

సి పి ఐ కి చెందిన శ్రీ పి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్‌కు 160 కోట్లు అదనంగా ఇవ్వడంతప్ప బడ్జెట్‌లో కొత్తవనరులు ఏమీ కల్పించలేదని ఆయన అన్నారు శాంతిభద్రతల విషయం అసలు ప్రస్తావనకు తేలేదని ఆయన అన్నారు అస్తవ్యస్తంగావున్న 6 వేల 800 కిలోమీటర్ల రోడ్డుకు 30 కోట్ల రూపాయలు కేటాయించారని, అయితే లవి ఏ మాత్రం సరిపోవని ఆయన అన్నారు కార్మికుల సమస్యల పరిష్కారం గురించిగాని, ఖాయిలాపడ్డ పరిశ్రమలను తిరిగి తెరిపించే విషయం బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించలేదని ఆయన అన్నారు

బడ్జెట్‌లో కొత్త పన్నులు ప్రవేశపెట్టలేదు బాగానే వుందిగాని ఆర్డినెన్సుల ద్వారా పెట్టే అలవాటు వుందని గతంలో శ్రీ రాజీవ్‌గాంధీ, డాక్టర్ చెన్నారెడ్డిలు ఆర్డినెన్సుల ద్వారా పన్నులు విధించిన సంగతి ఆయన గుర్తు చేశారు 196 కోట్ల లోటు వున్న బడ్జెట్‌ను పూరించేందుకు ఆర్డినెన్సు ద్వారా పన్నులు విధించే ప్రమాదముందని ఆయన అన్నారు

ఎం ఐ ఎం శాసనసభ్యుడు శ్రీ అమానుల్లాఖాన్ మాట్లాడుతూ పాతనగరం అభివృద్ధి గురించిగాని, జంటనగరాలకు మంచినీటి సరఫరా గురించిగాని బడ్జెట్ ప్రసంగంలో లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు

ఎం సి పి ఐ శాసనసభ్యుడు శ్రీ ఓంకార్ మాట్లాడుతూ విద్యుత్, వ్యవసాయాలకు అదనపు బడ్జెట్, కేటాయించడం హర్షణీయమని ఆయన అన్నారు అన్ని అన్నిరకాల సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున కోతపడిందని ఆయన అన్నారు బి సిల రిజర్వేషన్ 1990తో అయిపోయిందని, అయితే వాటి విషయం ప్రస్తావించలేదని ఆయన ఆరోపించారు ప్రస్తుత బడ్జెట్ భూస్వామ్యపెట్టుడిదారుల ప్రయోజనంకోసం చేసినట్టు కనబడుతోందని ఆయన విమర్శించారు బి జె పి శాసనసభ్యులు డాక్టర్ రఘునాథ రెడ్డి మాట్లాడుతూ అన్ని డిపార్టుమెంటుల గురించి బడ్జెట్‌లో వున్నా వేటికి ఎంత కేటాయించింది తెలువలేదని అన్నారు

ప్రాంతీయ బోర్డులను పైర్మన్లను నియమించే విషయం ప్రస్తావించలేదని ఆయన అన్నారు ఆకుపచ్చకార్డులు అర్హులైనవారికి ఇవ్వాలని అయితే వీటివిషయం బడ్జెట్‌లో కార్డులకు కోత విధించే విధంగా వుందని ఆయన అన్నారు

జనతాదళ్ శాసనసభ్యులు శ్రీ నర్సిరెడ్డి మాట్లాడుతూ చిన్న తరహా సేద్య పునీటి ప్రాజెక్టుల నిర్లీత కాలంలో ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ బడ్జెట్‌లో ఆ వాగ్దానాన్ని పూరించలేదని ఆయన అన్నారు

మండల ప్రజాపరిషత్‌లకు ప్రత్యేక వనరులు కల్పించడం, అవి పనిచేసే విధానంలో మార్పులు విషయం బడ్జెట్‌లో ప్రస్తావించలేదని ఆయన విమర్శించారు బడ్జెట్ పొడుగుగా బాగా వ్రాశారు, కాని వాటిలో ఎక్కువ ప్రజల సమస్యల పరిష్కారం కన్పించలేదని ఆయన అన్నారు

సి పి ఎం శాసనసభ్యుడు శ్రీ బి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయానికి 60 కోట్లు అదనంగా కేటాయించారని ప్రకటించినప్పటికి ద్రవ్యోల్బణం దృష్టిలో చూస్తే అదనంగా కేటాయించినట్టులేదని ఆయన అన్నారు

రైతులకు గిట్టుబాటు ధరల గురించి బడ్జెట్‌లో ప్రసంగించలేదని ఆరోపించారు

రాజ్యసభకు నామినేషను దాఖలు చేస్తున్న కేంద్ర మంత్రి శ్రీ పి. ఉపేంద్ర

మాధవరెడ్డి అంత్యక్రియలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 16

బుధవారం తెల్లవారుఝామున మద్రాసులోని విజయా ఆసుపత్రిలో మరణించిన మాజీ లోక్‌సభ సభ్యుడు, తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీ సి మాదవరెడ్డి అంత్యక్రియలు శుక్రవారం ఉదయం నగరంలోని బన్సీలాల్ పేట శ్మశానవాటికలో జరిగాయి

శ్రీ మాధవరెడ్డి మృతదేహంపై తెలుగుదేశం అధినేత శ్రీ ఎన్ టి రామారావు, కేంద్ర సమాచారమంత్రి శ్రీ పర్వతనేని ఉపేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రఘుమారెడ్డి, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, అశోక్‌గజపతిరాజు, మాజీమంత్రులు, పార్లమెంటు సభ్యులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు మాదవరెడ్డి మృతదేహంపై పుష్పగుచ్ఛాలు పెట్టి మరణం నివాళులర్పించారు

నగరంలోని హిమాయత్‌నగర్‌లోగల తెలుగుదేశం పార్టీ కార్యాలయంనుండి ప్రారంభమైన అంతిమయాత్ర బన్సీలాల్ పేట శ్మశానవాటికవరకు కొనసాగింది అనంతరం మాధవరెడ్డి పెద్దకుమారుడు చితికి నిప్పంటించారు

అమరజీవికి 'చెన్నా' నివాళి

హైదరాబాద్, మార్చి 16

అమరజీవి పొట్టి శ్రీరాములు 89వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి డా మర్రి చెన్నారెడ్డి ఆయనకు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు అమరజీవి త్యాగపూరితంగా 1956లో తెలుగుమొదటి భాషాప్రయుక్త రాష్ట్రం అవతరించిందని ముఖ్యమంత్రి అన్నారు మానవజాతి సేవకు, బడుగు వర్గాలు, పేదల సేవకు మనల్ని మ పునరంకితం చేసుకోవడంద్వారా ఆయన స్మృతికి నివాళులర్పించాలని ముఖ్యమంత్రి అన్నారు అమరజీవి గొప్పగాంధేయవాది అని శ్రీ చెన్నారెడ్డి ప్రస్తుతించారు

జడ్జీల ప్రమాణం

(ఆంధ్రపత్రిక లీగల్ కరస్పాండెంట్)
హైదరాబాద్, మార్చి 16

హైకోర్టు న్యాయమూర్తులుగా నియమితులైన ఆరుగురు శుక్రవారం పదవీస్వీకార ప్రమాణం చేశారు ప్రధాన న్యాయమూర్తి కోర్టులో ఈ ప్రమాణస్వీకారం జరిగింది రాష్ట్రపతి శ్రీ ఆర్ వెంకట్రామన్ ఈ నెల 10న ఈ నియామకాలపై సంతకం చేశారు ఈ మేరకు నోటిఫికేషన్ 14న జారీ అయింది

మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి శ్రీ టి చంద్రశేఖరరెడ్డి రిజిస్ట్రార్‌గా నియమితులయ్యారు ప్రస్తుతం న్యాయమూర్తిగా నియమితులై పదవీప్రమాణ చేసిన శ్రీ ఐ పాండురంగారావు స్థానంలో ఈ నియామకం జరిగింది

విద్యుత్ వాటా కేటాయింపులో శీతకన్ను

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 16

కేంద్రప్రభుత్వ అధ్వర్యంలోగల తమిళనాడులోని కల్పకం, నైవేలీ విద్యుత్ కేంద్రాలనుంచి మనరాష్ట్రానికి రావలసిన వాటాను ఇవ్వమని అడిగినప్పటికీ రావలసిన వాటా రావడంలేదని ఇందుకు కేంద్రం అసహాయతను వ్యక్తం చేస్తున్నదని ఆర్థిక విద్యుత్‌శాఖమంత్రి శ్రీ కె రోశయ్య శుక్రవారంనాడు శాసనసభలో తెలిపారు

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వి రాంభూపాల్ చౌదరి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ రాష్ట్రాలమధ్య విద్యుత్ పంపిణీ స్థిరీకరణ లేదని ఏ రాష్ట్రంలో విద్యుత్ కేంద్రాలను నెలకొల్పితే ఆ రాష్ట్రంలో విద్యుత్‌ను మాకే కావాలని అడగడం జరుగుతున్నదని తెలిపారు రాష్ట్రానికి విద్యుత్ పంపిణీలో అన్యాయం జరిగిన మాట వాస్తవమని కల్పకం విద్యుత్ కేంద్రంలో మొదటి ప్రాజెక్టు ఉత్పత్తి చేస్తున్న 235 మెగావాట్లలో మనకు ఏమీ రావడం లేదని రెండవదశలో 470 మెగావాట్లకు 40మెగావాట్లు మాత్రమే వస్తున్నదని, నైవేలీలో 600 మెగావాట్ల మొదటి ప్రాజెక్టులో మనకు ఏమీ రావడంలేదని రెండవ దశలో 630 మెగావాట్లకు 97 మెగావాట్లు మాత్రమే మనకు వస్తున్నదని ఆయన తెలిపారు రామగుండం విద్యుత్ కేంద్రానికి నీరు తదితర ప్రాథమికసౌకర్యాలను రాష్ట్రప్రభుత్వం కల్పిస్తున్నందున 10శాతం విద్యుత్‌ను రాష్ట్రానికి అదనంగా ఇస్తున్నారని మంత్రి తెలిపారు

రాష్ట్రంలో ప్రవేశపన్నును ఈ సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీనుంచి ప్రభుత్వం రద్దుచేసిందని దేవాదాయ, వాణిజ్యపన్ను శాఖమంత్రి శ్రీ మాగంటి రవీంద్రనాథ్‌చౌదరి, శ్రీ వై రామకృష్ణుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు

నిజామాబాద్ జిల్లాలోని బడాపహాడ్ దర్గా 1989-90 సంవత్సరానికి వార్షిక ఆదాయం దాదాపు 13 42 లక్షల రూపాయల మేరకు ఉన్నదని వక్ఫ్‌శాఖమంత్రి శ్రీ మహ్మద్‌జానీ, శ్రీ ఎస్ సంతోష్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాదానంగా తెలిపారు

ఈ దర్గా సందర్శనకు వచ్చే భక్తుల కోసం నీటి సరఫరాను మెరుగుపర్చడానికి, మెట్లు, మరుగుదొడ్లు, శిబిరాల నిర్మాణానికిగాను 6 55 లక్షల ఖర్చుతో ప్రాజెక్టు నివేదికను గత సంవత్సరం సెప్టెంబర్‌లో తయారుచేయడం జరిగిందని దానిని వక్ఫ్‌బోర్డ్ ఆమోదించిందని మంత్రి తెలిపారు

గీతకార్మికుల తలరాత మారుస్తాం!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 16

రాష్ట్రప్రభుత్వం ఈ సంవత్సరం అక్టోబర్ నెలనుంచి అమలు చేయనున్న నూతన అబ్కారీ విధానంలో గీతకార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని ఎక్సైజ్‌శాఖమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం శుక్రవారంనాడు శాసనసభలో తెలిపారు

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీయుతులు ఎం ఓంకార్, సి విఠల్‌రెడ్డి, దేశిన చినమల్లయ్య ప్రభృతులు అడిగిన ప్రధాన ప్రశ్నలకు, పలు అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ గతంలో గీతకార్మికులకు అన్యాయం జరిగిందని అయితే కొత్త అబ్కారీ విధానంలో గీత కార్మికులకు అన్యాయం జరగకుండా చూస్తామని, నూతన అబ్కారీ విధానాన్ని రూపొందించేటపుడు గీత కార్మికుల సంఘాలతోనూ, శాసనసభలో సభానాయకులతోను చర్చిస్తానని ఈ కార్మికుల సంక్షేమానికి సంబంధించి తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని మంత్రిమండలితో కూడా చర్చిస్తానని మంత్రి తెలిపారు

కర్ణాటక రాష్ట్రప్రభుత్వం చేసిన మాదిరిగా రాష్ట్రాలలో కల్లును రద్దుచేసే ప్రసక్తి లేదని శ్రీ ఎం రఘుమారెడ్డి అడిగిన అనుబంధప్రశ్నకు మంత్రి సమాధానంగా తెలిపారు

రెవెన్యూ అధికారుల ద్వారా సర్వే చేయించి తాడిచెట్ల వివరాలు సేకరిస్తామని మంత్రి తెలిపారు

కల్లు కల్తీని అరికట్టడానికి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు చేస్తున్నారని మంత్రి తెలిపారు

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో కల్లుగీతను ఆపివేసి కల్తీకల్లును తయారు చేయుచున్న విషయంపై ఎమ్మెల్యే శ్రీ ఎం ఓంకార్ గతనెల రెండవ వారంలో రాసిన డి వో లెటర్ ప్రభుత్వానికి అందినదని అబ్కారీ అధికారులు ఏలూరులోని కల్లు దుకాణాలను గత సంవత్సరం నవంబర్ 19వ తేదీన ఈ సంవత్సరం ఫిబ్రవరి 5వ తేదీన ఆకస్మికదాడులు జరిపి కల్లును రసాయన విశ్లేషణ చేయగా కల్లులో క్లోరల్ హైడ్రేట్ లేదని తేలిందని మంత్రి సమాధానంగా తెలిపారు

మునిసిపాల్టీలలో ఇండోర్ స్టేడియంలు

రాష్ట్రంలో మునిసిపాల్టీలలో ఇండోర్ స్టేడియంలు నిర్మించే ఆలోచన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని యువజనసర్వీసులు, క్రీడల మంత్రి శ్రీ వి హనుమంతరావు శాసనసభలో తెలిపారు

శ్రీయుతులు ఎ పాల్ జయరాంబాబు, కె లక్ష్మీనారాయణ ప్రభృతులు లడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ప్రస్తుతం విశాఖపట్నంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం జరుగుతున్నదని, విజయవాడ, హైదరాబాద్‌లలో ఇండోర్ స్టేడియంలు ఉన్నాయని మునిసిపాల్టీలలో స్టేడియం నిర్మాణం పూర్తి అయిన తరువాతనే ఇండోర్ స్టేడియంలను నిర్మించడానికి పూనుకుంటామని అన్నారు

రాష్ట్రంలో మునిసిపాల్టీ స్టేడియంలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రతిపాదన ఏదీలేదని మంత్రి తెలిపారు

సహకారసంఘాలకు నిధులు

రాష్ట్రంలో పట్టుపురుగుల పెంపక సహకారసంఘాలకు 50 లక్షల రూపాయల మూలధనాన్ని విడుదల చేశామని ప్రోత్తగా చెబుతున్న ఈ సహకారసంఘాలకు ప్రాథమికసౌకర్యాలు కల్పిస్తున్నామని సహకారశాఖమంత్రి శ్రీ జె సి దివాకర రెడ్డి శాసనసభలో తెలిపారు

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు, శ్రీ జి నాగిరెడ్డి ప్రభృతులు లడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ 365 సహకారసంఘాలు క్రొత్తగా నమోదు అయ్యాయని అన్నారు

పన్నుపోటులేని మేటి బడ్జెట్

(1వ పేజీ తరువాయి)

సంవత్సరం కంటే ఇది 161 కోట్ల రూపాయలు ఎక్కువ

ఇరిగేషన్‌కు 1989-90లో 290 కోట్లు కేటాయించగా 1990-91లో 350 కోట్ల రూపాయలు కేటాయించారు వీటిలో తెలుగుగంగకు రు 50 కోట్లు, శ్రీ రామసాగర్ ప్రాజెక్టుకు, శ్రీశైలం కుడిబ్రాంచి కాలువకు 44 కోట్ల రూపాయల చొప్పున కేటాయించారు

సాధారణ విద్యకు ప్రస్తుత సంవత్సరం సవరించిన అంచనాల ప్రకారం 950 కోట్ల 8 లక్షల రూపాయలు కేటాయించగా, 90-91లో 995 కోట్ల 33 లక్షల రూపాయలు కేటాయించారు

సబ్సిడీ బియ్యం పథకానికి పెట్టుబడిని రు 300 కోట్ల నుంచి రు 338 కోట్లకు పెంచారు స్వయం ఉపాధి పథకాలకు 25 కోట్ల రూపాయలు, రవాణాకు రు 30 కోట్లు, గ్రామీణ నీటి సరఫరాకు రు 29 కోట్ల 50 లక్షలు కేటాయించారు

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులు, వెనుకబడిన తరగతుల వారి సంక్షేమానికి ప్రణాళిక, ప్రణాళికేతర పద్దులకింద 296 కోట్ల 91 లక్షల రూపాయలు కేటాయించారు గత సంవత్సరం ఈ మొత్తానికి రు 259 కోట్ల 38 లక్షలు కేటాయించారు

జవహర్ రోజ్‌గార్ యోజనకు రాష్ట్రం వాటాగా రు 38 కోట్ల 64 లక్షలు, కనీస అవసరాలు, గ్రామీణుల కార్యక్రమానికి రు 5 కోట్లు, వ్యవసాయం, దాని అనుబంధ సర్వీసులకు 4 కోట్లు, పట్టు పరిశ్రమకు రు 25 కోట్లు, కుటుంబ సంక్షేమానికి రు 82 కోట్ల 49 లక్షలు, ఆస్పత్రుల నిర్వహణకు రు 43 కోట్ల 48 లక్షలు కేటాయించారు

ఆర్థిక ధోరణుల సమీక్ష

జూలై, ఆగస్టు మాసాలలో భారీ వర్షాలు కురిసి ఈశాన్య రుతుపవనాల తరుణంలో తగినంతగా వర్షాలు పడకపోయినప్పటికీ, 1989-90లో మొత్తంమీద వాతావరణ పరిస్థితులు బాగానే వున్నాయని ఆయన అన్నారు

1988-89 ఖరీఫ్ కాలంలో ఉత్పత్తి 87 లక్షల టన్నులు కాగా 1989-90 ఖరీఫ్ కాలంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 83 లక్షల టన్నులవరకు వుండవచ్చునని ప్రాథమిక అంచనాలనుబట్టి తెలుస్తున్నదని ఆయన వివరించారు నైరుతి రుతుపవనాల తరుణంలో కొన్ని డెల్టా జిల్లాల్లో అతివృష్టి కారణంగాను ఈశాన్య రుతుపవనాల తరుణంలో తగినన్ని వర్షాలులేని కారణంగాను 1989-90 సంవత్సరం మొత్తంమీద ఆహార ధాన్యాల ఉత్పత్తి 1988-89 సంవత్సరంలోవలె 129 లక్షల టన్నులకు చేరుకోలేకపోవచ్చునని వివరించారు

1989-90 సంవత్సరపు మొదటి 9 మాసాలలో పారిశ్రామిక ఉత్పత్తి సాధారణ సూచిక అంతకు ముందు సంవత్సరపు అదే కాల

బహిరంగ వేలము

కాలపరిమితి గడిచినప్పటికి విడిపించనివడ్డులు

1) అశోక్ అండ్ కో పాన్ బ్రోకర్సు పి.బి.యల్.నెం. 18రు 5/19, యం. జి. వీధి, శ్రీకాళహస్తి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 7-1-88 నుండి 30-11-88ది వరకుగల విడిపించని వడ్డులు 20-3-90ది పుదయం గం. 10ల నుండి 5/19 యం.జి.వీధి-శ్రీకాళహస్తిలో బహిరంగముగా వేలము జరుపబడును.

2) శేట్ శివరాజ్ మన్‌రూప్‌జీ అండ్ కో - పాన్ బ్రోకర్సు పి.బి.యల్.నెం.31/77 రు 14/66 కావు వీధి, నెల్లూరువారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 18-8-84 నుండి 1-9-88ది వరకుగల విడిపించని వడ్డులు 22-3-90ది పుదయం గం. 10ల నుండి 14/66 కావువీధి-నెల్లూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

3) శేట్ మూల్ చంద్ నవల్ మల్ బేంకర్ - పాన్‌బ్రోకర్సు పి.బి.యల్.నెం. 173 రు 14/66, కావు వీధి, నెల్లూరువారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 23-6-85 నుండి 5-11-88ది వరకుగల విడిపించని 17 వడ్డులు 22-3-90ది మధ్యాహ్నం 2గం.ల నుండి 14/66 కావువీధి-నెల్లూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

4) మెస్సర్స్ న్యూ విజయలక్ష్మి - పాన్ బ్రోకర్సు పి.బి.యల్.నెం. 1/84-85 రు 10/533-2, వంతపేట, నెల్లూరువారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 23-12-86 నుండి 5-10-88ది వరకుగల విడిపించని 11 వడ్డులు 22-3-90ది సాయంత్రం గం. 4ల నుండి 10/533-2 వంతపేట-నెల్లూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

5) మెస్సర్స్ ఉమామహేశ్వర - పాన్ బ్రోకర్సు; పి.బి.యల్.నెం. 122 రు 8-1-3, బజారువీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 10-11-86 నుండి 24-11-88ది వరకుగల విడిపించని 17 వడ్డులు 24-3-90ది ఉదయం గం.10ల నుండి 8-1-3-బజారువీధి-తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

6) జి.ప్రకాష్‌చంద్ జైన్ - పాన్ బ్రోకర్సు; పి.బి.యల్.నెం. 26 రు 5/659, యం.జి.వీధి, శ్రీకాళహస్తివారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 1-9-88 నుండి 31-12-88ది వరకుగల విడిపించని వడ్డులు 26-3-90ది ఉదయం గం. 10ల నుండి 5/659 యం.జి.వీధి-శ్రీకాళహస్తిలో బహిరంగముగా వేలము జరుపబడును.

7) బి. మదర్నవము - పాన్ బ్రోకర్ పి.బి.యల్.నెం. 2/84రు, వెస్రాంవీధి, పీలేరువారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 26-3-87 నుండి 24-9-88ది వరకుగల విడిపించని వడ్డులు 4 తే. 26-3-90ది మధ్యాహ్నం 2గం.ల నుండి వెస్రాంవీధి-పీలేరులో పై అడ్రసుగలవారి అంగడిలో బహిరంగముగా వేలము జరుపబడును.

8) జి. మాణిక్‌చంద్ పాన్ బ్రోకర్సు, పి.బి.యల్.నెం. 137రు 19-6-18A1, యన్.టి.వి. నగర్, తిరుపతివారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 11-7-88 నుండి 29-12-88ది వరకుగల విడిపించని వడ్డులు 27-3-90ది ఉదయం గం. 10ల నుండి 19-6-18A యన్. టి.వి.నగర్-తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

9) ఆర్. శ్యామ్‌లాల్ పటేల్ - పాన్ బ్రోకర్సు పి.బి.యల్.నెం. 151రు 13-1-136, పెదకాపువీధి, తిరుపతివారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 30-11-87 నుండి 30-1-89ది వరకుగల విడిపించని వడ్డులు 27-3-90ది మధ్యాహ్నం గం. 2ల నుండి 13-1-136 పెదకాపు వీధి-తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

10) వి.ఎ.కణ్ణావారి సన్ - పాన్ బ్రోకర్సు పి.బి.యల్.నెం. 170 రు 74 బజారువీధి, తిరుపతివారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 14-5-88 నుండి 31-8-88ది వరకుగల విడిపించని వడ్డులు 25-3-90ది మగం. 2ల నుండి 74 బజారువీధి-తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

11) మెస్సర్స్ లలితా అండ్ కో - పాన్ బ్రోకర్సు పి.బి.యల్.నెం. 142 రు 63 బజారువీధి, తిరుపతివారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 11-3-87 నుండి 29-6-88ది వరకుగల విడిపించని వడ్డులు 63 బజారువీధి-తిరుపతిలో 27-3-90ది సా గం. 4ల నుండి బహిరంగముగా వేలముకుర్చబడును.

12) టి. రికబ్ చంద్ - పాన్ బ్రోకర్సు పి.బి.యల్.నెం. 13 రు బజారువీధి, నాయుడుపేటవారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 5-11-87 నుండి 27-6-88ది వరకుగల విడిపించని వడ్డులు 28-3-90ది ఉదయం గం. 10ల నుండి బజారువీధి-నాయుడుపేటలో బహిరంగముగా వేలము జరుపబడును.

13) టి. కంషాల్‌చంద్ - పాన్ బ్రోకర్సు పి.బి.యల్.నెం. 11 రు బజారువీధి-నాయుడుపేటవారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 26-5-86 నుండి 25-4-88ది వరకుగల విడిపించని వడ్డులు 28-3-90ది మధ్యాహ్నం గం. 2ల నుండి బజారువీధి-నాయుడుపేటలో బహిరంగముగా వేలము జరుపబడును.

14) జి. డోకల్‌రామ్ పటేల్ - పాన్ బ్రోకర్సు పి.బి.యల్.నెం. 173 రు 13-1-22ఎ, పెదకాపువీధి, తిరుపతివారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 1-3-88 నుండి 11-12-88ది వరకుగల విడిపించని 17 వడ్డులు 29-3-90ది ఉదయం గం.10ల నుండి 13-1-22ఎ, పెదకాపువీధి-తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

15) డి. సేమారామ్ చౌదరి - పాన్ బ్రోకర్సు పి.బి.యల్.నెం. 143రు 706ఎ, కొర్లగుంటరోడ్డు, తిరుపతివారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 11-10-88 నుండి 5-1-89ది వరకుగల విడిపించని వడ్డులు 29-3-90ది మధ్యాహ్నం గం.2ల నుండి 706ఎ, కొర్లగుంటరోడ్డు-తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

16) మూతా శోభాగ్‌మల్ అండ్ సన్స్ - పాన్ బ్రోకర్సు పి.బి.యల్.నెం. 6 రు మెయిన్‌రోడ్డు, పాకాలవారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 1-10-88 నుండి 30-1-89ది వరకుగల విడిపించని వడ్డులు 30-3-90ది ఉదయం గం.10ల నుండి మెయిన్ రోడ్డు, పాకాలలో పై అడ్రసుగలవారి అంగడిలో బహిరంగముగా వేలము జరుపబడును.

17) శ్రీవారి అండ్ కో - పాన్ బ్రోకర్సు పి.బి.యల్.నెం. 85 రు 134, రాయలు చెరువురోడ్డు, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 30-6-87 నుండి 18-2-88ది వరకుగల విడిపించని వడ్డులలోగా వ్రకటించిన వ్రకారం 16-3-90ది న కాకుండా 6-4-90ది ఉదయం గం.10ల నుండి 134 రాయలుచెరువురోడ్డు-తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

కె.వి.రామకృష్ణారావు,
వ్రభుత్వము నియమించిన వేలముదారు,
11/268 వంతపేట, నెల్లూరు.

"విశ్వహిందూ" లెక్కలు అడిగినందుకు...

న్యూఢిల్లీ, మార్చి 16: కేంద్రంలోని నేషనల్ ఫ్రంట్ మైనారిటీ ప్రభుత్వంపై దానికి కొమ్ముకాస్తున్న భారతీయజనతాపార్టీ గణనీయమైన ఒత్తిడి తెస్తోందని పలువర్గాలు భావిస్తున్నాయి. రామమందిర నిర్మాణంకోసం విరాళాలు సేకరించిన విశ్వహిందూపరిషత్‌కు ఆదాయపన్నుశాఖ జారీచేసిన నోటీసును ఆ పార్టీ ఉపసంహరింపచేయగలిగిందని వారు అన్నారు. అంతేకాదు, ఈ నోటీసులు జారీచేసిన ఇన్‌కంటాక్స్ డిప్యూటీ డైరక్టర్‌ను ఢిల్లీ నుండి శంకరగిరిమాన్యాలు పట్టించే వ్రయత్నం కూడా ప్రారంభమైందని తెలుస్తోంది.

సంబంధిత అధికారి, భారత రెవిన్యూ సర్వీస్‌కు చెందిన శ్రీ విశ్వబంధుగుప్తాను మద్రాసుకు బదిలీచేయడానికి రంగం సిద్ధం అయినట్లు తెలిసింది. అయితే వ్రస్తుతం శెలవులోవున్న శ్రీ విశ్వబంధుకు ఇప్పటివరకు బదిలీ ఉత్తర్వులు అందజేయలేదు. ఈ బదిలీ పరిషత్‌కు చెందిన అనేక విషయాలు బయటపడుతున్నాయి.

ఇది పరిషత్ రాజకీయపటుత్వాన్ని తెలుపుతుందని, దానిపై తీసుకొనే ఎటువంటి చర్యలైనా నైతికత్వాన్ని దెబ్బతీస్తే వారు ఆగ్రహం వ్యక్తం చేస్తారని ఇన్‌కంటాక్స్ అధికారి ఒకరు చెప్పారు. పరిషత్‌కు చెందిన మూడు వివాదాస్పదమైన అంశాలు వ్రస్తుతం వెలుగులోకి వచ్చాయి.

మతవ్రచారం చేసుకొనే సంస్థలను ఛారిటబుల్‌గా పరిగణించరాదంటూ ఆదాయపన్ను చట్టాలను ఉటంకిస్తూ న్యాయమంత్రిత్వశాఖ వ్యక్తంచేసిన అభిప్రాయవ్రతాలు ఆదాయపన్ను వారివద్ద కల పరిషత్ ఫైలు నుండి అదృశ్యమయ్యాయి. 1985-89 సంవత్సరాలు ఆదాయవివరాలకు సంబంధించిన నాటిని తాను అందచేసినట్లు పరిషత్ వ్రధానకార్యదర్శి శ్రీ ఆర్.కె.సింఘాల్ చెబుతున్న ఆరు అనుబంధాలు కూడ ఫైళ్లలో కానరావడంలేదు.

అదే సంవత్సరానికి సంబంధించి ఆదాయపన్నుశాఖ పరిషత్‌కు జారీచేసిన నోటీసులు వ్రభుత్వం ఉపసంహరింపచేయడంపై వ్రజావ్రయోజనాల లిటిగేషన్‌ద్వారా కోర్టులో వ్రభుత్వాన్ని సవాల్ చేయవచ్చు.

వీటన్నింటిని విశ్లేషిస్తే ఛారిటబుల్ సంస్థగా ఇక్కడి చట్టాలకు లోబడి పనిచేయవలసిన విశ్వహిందూపరిషత్ ఆర్థిక వ్యవహారాలను చూసీచూడనట్లుగానే వదిలివేయాలని వ్రభుత్వం భావిస్తున్నట్లు అనేకమంది అభిప్రాయపడుతున్నారు. ఆదాయపన్నుశాఖవారి ఫైళ్లనుండి న్యాయమంత్రిత్వశాఖ అభిప్రాయవ్రతాలు అదృశ్యమవడం చూస్తే పరిషత్ ఛారిటబుల్‌కోదానే సందిగ్ధంలో పడింది. ఈ శాఖ అధికారులే కొందరు ఈ విధంగా చెబుతున్నారు. సెక్యులర్ సమాజంలో మతవ్రచారాన్ని ఛారిటబుల్‌గా భావించరాదని న్యాయశాఖ పేర్కొంటోంది. ఈ డాక్యుమెంట్‌లు అదృశ్యమైన తరువాతే పరిషత్‌కు పన్ను మినహాయింపుగా విరాళాలు సేకరించే అనుమతి లభించింది.

అతికీలకమైన వివరాలున్న పరిషత్ ఆదాయపు అనుబంధాలు ఎలా అదృశ్యమయ్యాయో శాఖాపరమైన దర్యాప్తు జరిపితే తప్ప తేలదని ఆదాయపన్నుశాఖ అధికారులు అంటున్నారు. వ్రస్తుత ఆర్థికసంవత్సరానికి సంబంధించిన ఆదాయవివరాలపై పరిషత్‌కు నోటీసు ఇవ్వడంతోపాటు గత సంవత్సరపు ఆదాయవివరాలు అందచేయడంలో విఫలమైనందుకు పరిషత్ కార్యదర్శి శ్రీ అశోక్‌సింఘాలేకు నోటీసులు జారీచేసింది. అయితే చిత్రంగా ఈ నోటీసులను జారీచేసిన 24 గంటలలోగా ఉపసంహరించుకోవలసివచ్చింది.

'నగరి'పై న్యాయవిచారణకునిరాకరణ

(ఆంధ్రపత్రిక వ్రతినిధి)
హైదరాబాద్, మార్చి 16:

చిత్తూరు జిల్లా నగరిలో పోలీసులు జరిపిన కాల్పుల సంఘటనపై న్యాయవిచారణ జరిపించటానికి రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ డి. కె. సమరసింహారెడ్డి తిరస్కరించటంవల్ల శాసనసభలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు తీవ్ర నిరసన తెలిపారు.

నగరి కాల్పుల సంఘటనపై ఇవాళ ఉదయం శ్రీ సమరసింహారెడ్డి ఒక వ్రకటన చేసినవ్పుడు తెలుగుదేశం సహా ఇతర వ్రతిపక్షాలు న్యాయవిచారణను డిమాండ్ చేశాయి. ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని పెంచమనివారు కోరారు. బడ్జెట్ లీక్ కారణంగా అంతకుముందు సభలో వాగ్యుద్ధం జరుగుతున్న తరుణంలో ముందొకసారి శ్రీ రెడ్డి ఈ విషయమై వ్రకటన చేశారు. అయితే ఆ వ్రకటన సారాంశం తమకు సరిగా వినపడలేదనీ, మరోసారి వ్రకటన చేయించమని సి.పి.ఐ. నాయకుడు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు సభాపతి శ్రీ పి. రామచంద్రారెడ్డిని కోరారు. దాంతో శ్రీ సమరసింహారెడ్డి రెండువర్గాల నడుమ 12 వ తేదీన జరిగిన చిన్నసంఘటన చిలికి చిలికి గాలివానై ఈ దుర్ఘటనకు దారితీసిందని చెప్పారు. పోలీసులు ఎంత వ్రయత్నించినా ఫలితం లేకుండా పోయిందనీ, 14వ తేదీన తిరిగి గొడవ జరిగినవ్పుడు ఇద్దరు సబ్ ఇన్స్‌పెక్టర్లు, ఏడుగురు కానిస్టేబుళ్ళు గాయపడినారని శ్రీ రెడ్డి వివరించారు. ఆత్మరక్షణార్థం పోలీసులు గాలిలో వదిహేను రౌండ్లు కాల్పులు జరిపారనీ, ఇందులో ముగ్గురు వ్యక్తులు చనిపోగా పదకొండుమంది గాయపడినారని ఆయన వివరించారు.

ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ మెజిస్టీరియల్ దర్యాప్తుకు ఆదేశించారనీ, మరణించిన వారికుటుంబ సభ్యులకు వెయ్యి రూపాయలు, గాయపడినవారికి అయిదువందలరూపాయలు ఎక్స్‌గ్రేషియా వ్రకటించామని మంత్రి పేర్కొన్నారు. ఒక వర్గం దుర్మార్గంగా వ్యవహరించటం వల్లే ఈ దారుణం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం ఈ విషయంపై తెలుగుదేశం సభ్యుడు శ్రీ ముద్దుకృష్ణమనాయుడు మాట్లాడుతూ "హరిజనులు చనిపోతే..."అని చెప్పబోతుండగా శ్రీ సమరసింహారెడ్డి జోక్యం కల్పించుకొని "దయచేసికులాలపేర్లను వ్రస్తావించకండి"అని విజ్ఞప్తిచేశారు.

వ్రభుత్వం నరిగా పట్టించుకోకపోవటంవల్లే ఈ సంఘటన జరిగిందనీ, వొక వధకం వ్రకారంగా హరిజనులపై దాడి జరిగిందనీ, వెయ్యిరూపాయలు ఎక్స్‌గ్రేషియో ఏ మూలకు సరిపోదని శ్రీ కృష్ణమనాయుడు చెప్పారు.

కాంగ్రెస్‌కు చెందిన శ్రీమతి అరుణకుమారి, ఉభయ కమ్యూనిస్టుపార్టీల నాయకులు శ్రీ పువ్వాడ, శ్రీ బోడేపూడి మాట్లాడుతూ ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని పెంచాలనీ, న్యాయవిచారణ జరిపించాలని కోరారు. బి.జె.పి.కి చెందిన డా. రవీంద్రవాఢ్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన శ్రీ సి.దాస్, శ్రీమతి కుతూహలమ్మ, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ మోత్కుపల్లి నర్సింహులు, సి.పి.ఐ. (ఎం.ఎల్) సభ్యుడు శ్రీ ఎస్వీ కృష్ణయ్య వ్రభృతులు కూడ మాట్లాడుతూ హరిజన బలహీన వర్గాలవారికి రక్షణ కల్పించాలని కోరారు.

ఇది ఇలా ఉండగా శ్రీ చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ- కావాలని కొందరు దాడులు చేస్తే వెనకనుంచి కొందరు వ్యక్తులు వ్రోత్సహిస్తున్నారని చెప్పారు. హరిజనులు చనిపోతే వెయ్యి రూపాయాలు ఎక్స్‌గ్రేషియా వ్రకటించడంలోనే వ్రభుత్వ వైఫల్య అర్థమవుతోందని శ్రీ చంద్రబాబు చెబుతున్నప్పుడు స్పీకర్ జోక్యం చేసుకొని ఆవేశపూరితమైన ఉపన్యాసమివ్వకండని సూచించారు.

అందుకు శ్రీ సమరసింహారెడ్డి సమాధాన మిస్తూ "అధ్యక్షా చెవ్రకూడదనుకున్నాగానీ చెబుతున్నా-దాడికి పాల్పడిన ఇరువర్గాల వాళ్ళు మా కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్ళే! చిలికి చిలికి గాలి వానయినందుకు మేఘ బాధ పడ్తుంటే వాళ్ళు తమ తమ రాజకీయ వ్రయోజనాలకోసం ఈ సంఘటనను వాడుకోవటం విచారకరం. సంబంధిత జిల్లా మంత్రి శ్రీ చెంగారెడ్డి నగరిలోనే వుండి పరిస్థితిని పరిశీలిస్తున్నారు. మెజస్టీరియల్ దర్యాప్తు నివేదిక, మంత్రి నివేదిక వచ్చాక చర్యలు తీసికుంటాం" అని చెప్పారు. ఈ తరుణంలో శ్రీ చంద్రబాబు, శ్రీ ముద్దుకృష్ణమనాయుడు లేచి మాట్లాడబోతుండగా సభాపతి తీవ్రస్వరంతో "బోత్ ఆఫ్ యు సిట్ డౌన్" అని ఆదేశించారు.

పీపుల్స్‌వార్ చే నిర్మల్ బంద్

నిర్మల్, మార్చి 16: (నవవార్త) నిజామాబాద్ జక్రాన్‌పల్లి మండలంలోని వడ్కాల్ గ్రామంలో విద్యుత్‌కోతకు నిరసనగా రైతులు రాస్తారోకో నిర్వహిస్తూ ఉండగా పోలీసులు జరిపిన కాల్పుల్లో శ్రీనివాస్, కాశీరాం అనే వ్యక్తులు చనిపోయిన సంగతి పాఠకులకు విదితమే. పోలీసు కాల్పులకు నిరసనగా ఆదిలాబాద్ జిల్లా పీపుల్స్‌వార్ తీవ్రవాదులు ఇచ్చిన పిలుపుమేరకు ఈ నెల 12న నిర్మల్ పట్టణంలో బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా దుకాణాలు, హోటళ్ళు, ఉదయం సినిమా థియేటర్లు మూసి ఉంచారు. ఆదిలాబాద్, మంచిర్యాల రూట్లలో ఆర్.టి.సి బస్సులు నడుపలేదు. సాయంత్రం ఆరు గంటల నుండి బస్సులను ఆపివేయాలని నిర్మల్ ఆర్.టి.సి డిపో మేనేజర్‌కు తెలిపినట్లు నిర్మల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పాషీద్ అలీఖాన్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

దినఫలం

17-3-1990 శనివారం

గంటలపంచాంగం

శ్రీ శుక్లనామ సం. ఫాల్గున మాసం, బ. షష్ఠి, శనివారం.

1990వ సం. మార్చి 17, శనివారం, శని: బ.షష్ఠీ : తె.4-48, అనూరాధ: 24-00. వర్జ్యము:వ.8-57 మొదలు 10-45 వరకు.

1990వ సం. మార్చి 18, ఆదివారం, అది: బ. సప్తమి: 24-00, అనూరాధ:ఉ.7 -24. వర్జ్యం : వ. 1-38 మొ. 3-25 వరకు.

మేషం: రాజకీయాలు అనుకూలంగావు. ఆదాయం కలిసివాదు. దినమంతా అయోమయంగా ఉంటుంది దినమంతా, గమనానికై త్రిప్పట.

వృషభం : బంధుమిత్ర సమాగమం, అసాధ్యవ్యవహారమొకటి సాధ్యంకావటం గమనిస్తారు. వ్యాపారరీత్యా మేలైన దినం.

మిధునం : శుభసమయం, ఆదాయమున్నది. వ్యాపారం బాగాసాగుతుంది. ఒకానొక వ్యవహారంలో మంచికి పోయి చెడుతెచ్చికుంటారు గ్రహించండి.

కర్కాటకం : రాజకీయరంగాన వృద్ధి. నూతనవ్యక్తుల సమాగమం, అభీష్టసిద్ధి, ఆనందదాయక, సమయం, మిత్రులతో మంతనాలు.

సింహం : 'కేతు' గ్రహబాధ కొంతయున్న ఎలాగో ముందుకు సాగిపోవుటకు అస్కారం, సహాయపడనున్నవారు దూరం కావటం గమనింప గలుగుతారు.

కన్య : నూతనమిత్రుల సమాగమం, విద్యావిషయంగా మేలు, ఆర్థికరంగాను కూలత, యత్నకార్యసిద్ధి, విద్యావేత్తల సహాయం.

తుల : అష్టలసహాయం, ఆదాయవృద్ధి, ఆర్థికరంగానమేలు, బంధుమిత్రసమాగమం, వాహనసేకరణకు అస్కారం, గ్రహించండి.

వృశ్చికం : ఏదోసహాయం చేస్తామన్నవారు దూరంగా వెళ్లారుగా! డబ్బు యిస్తామన్నవారు యిప్పట్లో యివ్వరు. మీకు ఆదాయం లేకపోలేదు.

ధనుస్సు : పదిమందిలో ప్రసిద్ధి యున్నది. ఆదాయం కూడా ఉన్నది. వ్యాపారం బాగాసాగుతోంది. నూతన మిత్రసమాగమం.

మకరం : శుభసమయం, ప్రజారంగాన ప్రసిద్ధి యున్నది. వస్తుసేకరణకు అస్కారం స్వల్పాదాయం.

కుంభం : ప్రజారంగాన ప్రసిద్ధి, నూతనమిత్రసమాగమం, సుఖశాంతులున్నాయి. ప్రజాదారణ, దూరప్రాంతాలకు వెళ్లవలసిన అగత్యం.

మీనం : రాజకీయంగా మేలు. శుభసమయం, ధనలోపం ఏమాత్రంలేదు గ్రహించండి.

-విద్వాన్‌కోటసత్యరంగయ్యశాస్త్రి

వనపర్తి నుండి మామిడిమూడ గ్రామానికి ఆర్టీసి బస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ జి.చిన్నారెడ్డి, డి.ఎం శ్రీ కొమరయ్యలు.

మామిడిగ్రామానికి ఆర్టీసిబస్‌ప్రారంభం

వనపర్తి, మార్చి 15: (నవవార్త) మహబూబ్‌నగర్ జిల్లా ఖిల్లాఘణపురం మండలం మామిడిమూడ గ్రామానికి ఆర్టీసి బస్‌ను వనపర్తి ఎమ్మెల్యే డా. జి. చిన్నారెడ్డి ప్రారంభించారు.

వనపర్తినుండి ఘణపురం మండల కేంద్రంమీదుగా మామిడిమూడ గ్రామానికి వెళ్లే బస్‌కు గ్రామప్రజలు గతసోమవారంనాడు ఘనస్వాగతం చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీ పి. కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

వనపర్తినుండి జీన్‌గరాల, నందిపేట మీదుగా మహబూబ్‌నగర్‌కు బస్‌సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

బడ్జెట్ లీక్ పై వాగ్యుద్ధం

(1వ పేజీ తరువాయి)

లేచి "విద్యాధరరావుగారూ మీరంతా కూర్చోవాలి, లేకపోతే యాక్షన్ తీసికోవాల్సి వస్తుంది" అని చెప్పారు.

ఆ తర్వాత సి.పి.ఎం. కు చెందిన శ్రీ నర్రారాఘవరెడ్డి మాట్లాడుతూ ఇవాళ బడ్జెట్‌ను సభలో వ్రవేశపెట్టాల్సివుండగా దాన్ని బైటపెట్టడం సబబా అని వ్రశ్నించారు. బడ్జెట్ లీక్ అయిందికనుక తాము హక్కుల తీర్మానాన్ని వ్రతిపాదిస్తామని తాము చెప్తామనీ, లీక్ అవటం మంత్రికి నైతిక బాధ్యత కాదా అని సి.పి.ఐ. నాయకుడు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు వ్రశ్నిస్తూ ఈ కారణంగానే ఇదివరలో కొందరు మంత్రులు రాజీనామా చేశారని తెలిపారు.

దీంతో తె.దే సభ్యులు హక్కుల్ని వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు. ఇదే సమయంలో జనతాదళ్‌కు చెందిన శ్రీ పి. నర్సిరెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన శ్రీ మైనూరారెడ్డి ఏకకాలంలో పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తారు. అయితే స్పీకర్ వారి పాయింట్ ఆఫ్ ఆర్డర్లను త్రోసివుచ్చారు.

అయితే శ్రీ నర్సిరెడ్డి మాట్లాడుతూ బడ్జెట్ లీక్ అయినందువల్ల నైతిక బాధ్యతవహించి మంత్రి పదవికి శ్రీ రోశయ్య రాజీనామా చేస్తారా అని అడిగారు. ఎం.సి.పి.ఐ. సభ్యుడు శ్రీ ఓంకార్ సి.పి.ఎం. నాయకుడు శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ రోశయ్య రాజీనామా చేయాలని కోరారు.

అప్పుడు కాంగ్రెస్‌కు చెందిన శ్రీ మైనూరారెడ్డి, శ్రీ శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బడ్జెట్ లీక్ అయినట్లు వచ్చిన వార్త వాస్తవమోకాదో తెలియకుండా హక్కుల తీర్మానాన్ని వ్రతిపాదించటం నిబంధనలకు వ్యతిరేకమని చెప్పారు.

ఆ తర్వాత సభాపతి ఆదేశానుసారం ఆర్థిక మంత్రి శ్రీ రోశయ్య సమాధానం ఇస్తూ "నేనివాళ మధ్యాహ్నం 12.15 నిముషాలకు బడ్జెట్ వ్రతిపాదించే నిమిత్తం మీ అనుమతి పొందాను. నేను కూడ కొన్ని వ్రతికల్లో వచ్చిన అంకెల్ని చూశా. బడ్జెట్‌లోని అంకెలను, వ్రతికల్లోని అంకెలను పరిశీలించి గౌరవ వ్రతిపక్ష సభ్యులు వ్యాఖ్యానించి వుండింటే సంతోషించే వాడిని" అని చెబుతుండగా తె.దే సభ్యులు మళ్ళీ అడ్డు తగిలారు. తన అనుమతి లేకుండా మాట్లాడ్తున్న సభ్యుల మాటలు రికార్డుల్లోకి పోవని స్పీకర్ ఆదేశించినప్పటికీ తె.దే సభ్యులు మూకుమ్మడిగా మాట్లాడటం మొగలెట్టారు. దాంతో శ్రీ రోశయ్య "అధ్యక్షా నేనేమీ మాట్లాడను, సమాధానం చెప్పను. మీరూలింగ్ మీరివ్వండి" అనేసి కూర్చున్నారు. అయినప్పటికీ తె.దే సభ్యులు అలాగే మాట్లాడుతూంటే శ్రీ రోశయ్యలేచి "మీరు మాట్లాడేంతవరకు మేము గమ్మున కూర్చొనివున్నాం. రన్నింగ్ కామెంటరీలాగా మీ ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే నేను మాట్లాడాలా" అని తె.దే సభ్యులనుద్దేశించి ఆగ్రహంగా అన్నారు.

అప్పుడు స్పీకర్ వ్రతిపక్షాలనుద్దేశించి మాట్లాడుతూ తనకిచ్చిన వాగ్దానాన్ని వ్రతిపక్షాలు నిలుపుకోలేక పోయినందుకు తాను మరో అంశాన్ని చేపడుతున్నానని చెప్పారు. అప్పుడు శ్రీ నర్సిరెడ్డి జోక్యం చేసుకొని మంత్రి సమాధానం చెప్పేందుకు నిరాకరిస్తే సభాగౌరవం ఏముంటుందని అడిగారు. అందుకు మంత్రి క్షమాపణ చెప్పాలని కూడ ఆయన కోరారు. అందుకు శ్రీ రోశయ్య లేచి "అధ్యక్షా! ఇది మూడోసారి నేను సంజాయిషీ చెప్పేందుకు వ్రయత్నించటం. వ్రతికల్లో వచ్చిన అంకెలు, బడ్జెట్‌లోని అంకెలు పోల్చి చూడకుండా రోశయ్య గారు రాజీనామా చేయాలి అనటం ఏ మాత్రం సబబు? అది లీకేజ్ కాదు అని మాత్రం నేను చెబుతా.వొక వేళవున్నా అది సభా హక్కుల ఉల్లంఘన క్రిందికిరాదు. కౌల్-షక్దర్ కూడ అదే చెప్పారు. అవతలి పక్షం నుంచి గౌరవమైన తోడ్పాటు కావాలి. లీక్ కాలేదు. హక్కుల ఉల్లంఘన కాదు." అని స్పష్టం చేశారు.

ఈ తరుణంలో శ్రీ విద్యాధరరావు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తి మట్లాడబోతుండగా తన అనుమతి లేకుండా ఆయన మాటలు రికార్డుల్లోకి పోవని స్పీకర్ ఆదేశించారు. అనంతరం శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ వెంటనే రూలింగ్ ఇవ్వొద్దనీ, వేపర్లలోని అంకెల్తోపోల్చిచూసి రూలింగ్ ఇవ్వమని స్పీకర్‌ను కోరారు.

ఇదే తరుణంలో శ్రీ ముద్దుకృష్ణమ నాయుడు లేచి గట్టిగా ఏదో అనటంతో స్పీకర్ ఆగ్రహంగా "మిస్టర్ ముద్దు కృష్ణ మనాయుడూ మీరలా మాట్లాడటం మంచిది కాదు. మిమ్మల్ని బైటకు పంపాల్సి వస్తుంది" అని హెచ్చరించారు. పిదప వ్రతిపక్షాలు వ్రతిపాదించిన హక్కుల తీర్మానం నోటీసును త్రోసివుచ్చుతున్నట్లు స్పీకర్ వ్రకటించారు. కేవలం వ్రతికల్లో వచ్చిన వార్తల ఆధారంగా తాను నోటీసును అనుమతించనని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

అందుకు తెలుగుదేశం సభ్యులు నిరసన తెలుపుతూ వ్రతిపక్షనాయకులు కూర్చునే స్థానాలవద్దకు వచ్చి "రోశయ్య రిజైన్, రిజైన్-రిజైన్" అనే నినాదాలు చేశారు. దానికి వ్రతిగా తె.దే సభ్యుల్ని ఉద్దేశించి "గో అవుట్" అని కాంగ్రెస్ సభ్యులు అరిచారు.

ఈ నినాదాలు జోరుగా కొనసాగుతున్న తరుణంలోనే నగరిలో పోలీసు కాల్పుల సంఘటనపై వ్రకటన చేయవలసిందిగా హోం శాఖను పర్యవేక్షిస్తున్న శ్రీ డి.కె. సమరసింహారెడ్డిని- స్పీకర్ ఆదేశించారు.

నినాదాలు ఒకవైపు కొనసాగుతుండగానే శ్రీ సమరసింహారెడ్డి వ్రకటన చేశారు. అయితే నినాదాల హోరులో ఏదీ వినపడలేదు. అప్పుడు సభాపతి మళ్లీ వారిని కూర్చోవలసిందిగా లేచి నిలబడి ఆదేశించారు.

ఆ తర్వాత శ్రీ విద్యాధరరావు ఏదో మాట్లాడబోగా స్పీకర్ అడ్డుకొని సభా పతిస్థానాన్ని బెదిరిస్తూ మాట్లాడొద్దనీ, సభాకార్యక్రమాలకు అంతరాయం కలిగించవద్దనీ, సభాపతిపై గౌరవముంటే అలా వ్యవహరించవద్దని కోరారు. అయినప్పటికీ శ్రీ విద్యాధరరావు, శ్రీ చంద్రబాబునాయుడు ఏదో మాట్లాడబోయారు. అప్పుడుకూడా స్పీకర్ తనస్థానంనుంచి లేచి నిలబడి వారిని ద్వేషించి "మీరిద్దరు సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తున్నారు" అని చెప్పారు. అయినప్పటికీ తె.దే. సభ్యులంతా శ్రీ రోశయ్య రాజీనామా చేయాలని కోరుతూ "రిజైన్, రిజైన్" అని నినాదాలు చేశారు. ఈ తరుణంలో సభాపతి సభను 11.30 గంటల వరకు వాయిద

ఈ సీరియల్ సమర్పిస్తున్నవారు MINAR FANS

మరో మజ్నూ 38

జోళ్లపాలెం నాగేశ్వరరావు



వీళ్ళిలా మాట్లాడుకుంటుండగానే అదివరలో ఆనంద్‌కు వంట మనిషిగా కొన్నాళ్ళు చేసిన బుర్రడు వచ్చాడు

బుర్రడు గుమ్మడికాయలాగుండ్రంగా వున్నాడు శరీరం నల్లగా నేరేడుపండులా మెరిసి పోతూంది నెత్తిమీద జుట్టు మెలికలు తిరిగి 'రింగ్స్'లా అయి పోయింది ఉన్నంతలో పరిశుభ్రమైన బట్టల్నే ధరించాడు కళ్ళులావుగా పెడల్పుగా వున్నాయి దిబ్బ ముక్కు- లావైన పెదాలు కలిగి వుండి ఆఫ్రికన్ బుష్‌మెన్‌ల ఆకారానికి దగ్గర్లో వున్నాడు

'మళ్ళా వంటలో కుదిరేత్తా బాబుగారు' అన్నాడు ఆనంద్‌కు దగ్గరగా వచ్చి వినయాలు పోతూ

'ఎవరితను?' అవినాష్ అడిగాడు

"ఇదివరకు ఇక్కడే మాకు వంటచేసి పెట్టేవాడు ఈలోగా పెళ్ళి చేసుకున్నాడు పెళ్ళాంగోలతో పట్టణం వదిలి ఎక్కడికోపోయాడు అవునూ ఆ అమ్మాయిని మళ్ళీ తీసుకొచ్చావా?" అంటూ బుర్రడి వైపుకి తిరిగాడు ఆనంద్

"దానికి నామీద మోజుతగ్గినాది బాబుగారూ అది మోజుపడ్డోడికి అమ్మేశాను" వాలా తేలిగ్గా చెప్పాడు

ఆనంద్ మరో సారయితే బిగ్గరగా రవ్వేవాడే కానీ అవతల అవినాష్ ఉండటంతో నవ్వలేదు

వెంటనే అవినాష్ కల్పించుకుని

'భార్యను మరొకరికి అమ్మావా?' అన్నాడు

"తప్పేటండి! మోజులుండంత కాలం కలిసుంటాం కాదనుకుంటే ఇడిపోతాం మళ్ళా నేనవతల కొనుక్కోవాలి గదండీ ,అందుకని అమ్మేశాను బాబుగోరూ- మీరట్టంటారు గానీ

"అసలు మీ పెద్దోరికి మోజు లేడుండాయి బాబూ- బేరాలు తప్ప! నచ్చకపోతే మాలాగా అవతలికి పంపరు- కిరసనలోసి కాలిపోయిందంటారు గొంతుపిసికి దానికదే నచ్చిపోయిందంటారు మాకలా సంపటానికి సేతులు రావు బాబూ! మొగాడికి మోజులూ, కోరికలుండాల్సే ఆడదానికీ ఉంటయ్ గాదండీ మాంక లినుండంత కాలం ఒకరికొకరం ఇడిసి చ్చణముండలేం బాబు- మీపెద్ద బాబు లట్టా కాదు ఇంటిలో ఆడదాన్నెట్టుకుని- ఈదిలో మరో గుంటతో తిరుగుతారు తెలిసినాక తిట్టుకుంటారు సంపుకుంటారు

"మాం అలా కాదు బాబుగారూ! మోజులు తగ్గితే ఇడిపోతం- మోజులుండ సోటుల్లో మళ్ళా కలుసుకుంటాం" అంటూ బుర్రడు ఆనంద్‌వైపు తిరిగాడు-

"ఏటి బాబూ! ఈ బాబెవరో క్షున బంగళాకి కొత్తనుకుంటాను అయ్యా అయ్యగారి సింప్పోసనం మీద బాబూ! తమరగోరట్ట గంటన్నారు గానీ తమరు కూసున్న కుర్చీ మీద ఎందరు మల్లెపూల లాంటి బొట్టెల్లు ఎక్కి దిగిపోనారో తమరి గోరికి తెలవదేటి

గలగలా చెప్పుకుపోతున్న బుర్రడి వంక ఆనంద్ కోపంగా చూసి ఇక ఆపెయ్‌మన్నట్టు సైగ చేశాడు

బుర్రడు నోరు జారాననుకుని ఆపేశాడు

వెంటనే అవినాష్ అన్నాడు

"మిస్టర్ ఆనంద్! ఇతన్ని ఇక్కడే వుంచండి ఇతని చేతి వంట రుచులు నేను చూడాలి ఉదయమూ, సాయంత్రమూ కొన్నాళ్ళు ఇక్కడే భోజనం చేస్తాను" అన్నాడు

అందుకు బుర్రడు ఆనందపడ్డా- ఆనంద్ మాత్రం ఇబ్బందిగా అంగీకరించాడు

తర్వాత ఆనంద్ బ్రెయిన్‌లోకి ఏదో ఆలోచన ఫ్లాష్‌లా వచ్చింది దాని తాలూకూ ఆనంద రేఖలు ముఖంలో స్పష్టంగా కనిపించాయి

*** *** *** ***

సాగర్ కుటీరానికి సంధ్య ఒకవాన్ నిండా మ్యూజికల్ పరికరాల్ని తీసుకొచ్చింది వాటితో పాటు సాగర్‌కూ, అతని అనుచరులకూ రెడీమేడ్ బట్టల్ని కూడా తెచ్చింది

ఆ రోజు మొత్తం ఆమె ఖర్చు ఏభైవేల రూపాయిలకు దాటింది

తండ్రిని ఏభైవేల రూపాయిలడిగినప్పుడు అతడు మాట్లాడకుండా యిచ్చేశాడు కాని-

ఖర్చు చేసినాక తనకు లెక్క మాత్రం చెప్పమన్నాడు

శ్రీధర్‌కు కావాల్సింది ఖర్చయిన డబ్బు కాదు ఖర్చు ఏ విధంగా అయ్యిందనే ,ఖర్చును బట్టి తన కుమార్తె అభిరుచులు తెలుస్తాయి ఆమె నడుస్తున్నదారి తెలుస్తుంది అవి తమ ప్రతిష్ఠను పెంచేవిగా వుంటే సంతోషిస్తాడు లేకుంటే మందలిస్తాడు

తమ కుటీరానికి వచ్చిన ఆఖరిదైన మ్యూజికల్ పరికరాల సంపదను చూసుకున్న తర్వాత- సాగర్ బృందానికి కొంచం సేపు మాటలు రాలేదు ఇదివరలో తాము నేర్చుకొన్నవేగాక క్రొత్త పరికరాలు కూడా ఉన్నాయి తాము అవి కూడా నేర్చుకోవచ్చు!

రొంబా- రిథమ్స్ కూడా ఉన్నాయి భీముడి కెప్పటినుండో 'రొంబా' వాయించాలనే మోజు!

అఖిల్ కనలు చేతిలో ఏ పరికరమూ ఉండేది కాదు ఇప్పుడు 'రిథమ్స్' తీసుకుంటాడు

ఇవే కాకుండా తమకు పేర్లు తెలీని పరికరాలు ఇంకా వున్నాయ్ వీటన్నింటినీ తాము వాయించటం నేర్చుకోవచ్చు!

"ఇక ఏ పోటీలకు పోయినా తమకు ఎదురు లేదు" చక్రి అనుకున్నాడు

ఈ సంతోషం కంటే పిల్లలను మరింత సంతోషపరిచింది వాళ్ళకోసం తెచ్చిన రెడీమేడ్ దుస్తులు

ఎంత ఖరీదైన బట్టలో! అంటే తామందరినీ గుర్తు పెట్టుకుని ఎంత చక్కగా సరిపోయే బట్టలు తెచ్చింది!

లయకూ, ఉషకూ అవెంత అందంగా వున్నాయో అవి అందంగా వుండటంకాదు, వాటిలో లయ- ఉషా ఎంతో అందంగా వున్నారు

నకుల్ మురిసిపోయాడు

శ్రుతిక్కూడా బట్టలు-!

సంబరంగా వాళ్ళు వాటిని తొడుక్కు చూసుకుంటున్నప్పుడు సాగర్- సంధ్యలు మురిపెంగా వాళ్ళనే చూస్తుండిపోయారు

అప్పుడు వచ్చింది షీలా మరో కారులో-, తినటానికి ఖరీదైన స్వీట్స్ తీసుకుని!

పిల్లలందరికీ ఆమె స్వీట్స్ పంచింది

ఆ ఆహ్లాదం, ఆ వాతావరణం సాగర్‌కు కలలా కనిపించింది నమ్మశక్యంకాకుండా వుంది

ఎవరో తెల్లటి దేవతలు తాము పడిన కష్టాలకు కనికరించి తమను ఆదుకుంటున్నారు! ?

ఈ కలలాంటి వాస్తవంలో సాగర్ మనోసాగరం పూర్ణిమ నాటి వెన్నెల కిరణాలు సోకగానే ఎగిసిపడి పోరెత్తినట్టు అవ్యక్తమైన ఆనందాన్ని అనుభూతి చెందింది!

సంధ్యకు దగ్గరగా వచ్చి-

"అభిమానం ఇంత అమూల్యంగా, అవురూపంగా వుంటుందని నేనెప్పుడూ ఊహించలేదు ఆడుతూ పాడుతూ నేర్చుకున్న నా జానపద సంగీతం- నేను పిచ్చిగా వ్రాసుకున్న అక్షరాల గీతల్లోని నా గాలి గీతాలు నన్నింతో మంచి మనసుల మధ్య నిలబెడతాయని నేనెప్పుడూ కలలో కూడా అనుకోలేదు

"సంధ్యగారూ! ఈ సమాజం నాకిప్పుడు చీకటి వెలుతురులుగా విడిపోయింది వెలుతురుగా మీరు మా బ్రతుకులకు భరోసా ఇస్తున్నారు చీకట్లు ముసురుతూ మరొకరు -ఎవరో భయపెడుతున్నారు!" అంతలోనే మళ్ళీ గ్లూమీగా నిలబడిన సాగర్‌కు మరింత దగ్గరగా వచ్చింది సంధ్య-

"సాగర్- నేనెప్పుడూ ఇక నీ వెంటే వుంటాను ఎందుకనో తెలుసా- నాకు నీ పాటలంటే ఇష్టం- నీ చిన్నారులంటే యిష్టం! నీవంటే ఇష్టం!

"ఐ లౌ యువర్ సాంగ్స్!

"ఐ లౌ యువర్ కిడ్స్-

"ఐ లౌ ఎవరిథింగ్ ఆఫ్ యువర్స్ అండ్ యూ "

మనసు పొంగిన ఉద్వేగాన్ని మాటల్లో నింపి అని అతనీ కళ్ళల్లోకి ఆరాధనగా చూసింది!

ఆమె మాటలకు కదిలిపోయాడు సాగర్! అవాక్కయ్యాడు కాళ్ళక్రింద భూమి కంపించినట్టయ్యింది సూర్యుడు ఒక్కసారి బ్లాస్టయి తనచుట్టూ అమితమైన వేడిని వెదజల్లినట్టు అనుభూతి!

"మీరంటున్న మాటల కర్థం !" అతని మాటలు తడబడ్డాయి

"వో మీనింగ్ సాగర్ ఐ లౌయు దట్సాల్!" అంటూ షీలాను పిలించింది దూరంగా పిల్లలతో కబుర్లు చెప్తున్న షీలా వచ్చింది

"వెళ్దాం!" అంది

షీలా కూడా సాగర్‌కు వస్తామని చెప్పింది కానీ సాగర్ అచేతనంగా నిలబడటం ఆమె గమనించింది-

"ఏమిటీ సాగర్ అలా వున్నాడు?"

షీలా ప్రశ్నకు సమాధానం చెప్పలేదు సంధ్య

ఇద్దరి మధ్యా ఇతరులకు అర్థంకాని, వాళ్ళకే సంబంధించిన మాట లేవో దొర్లాయని గ్రహించింది షీలా

మూచనగా తనకూ అర్థమవుతూంది కాని

సంధ్య భుజంమీద చేయివేసి షీలా మెత్తగా వత్తింది ఆమె చేయిమీద చేయివేసి సంధ్యకూడా అంతే మృదువుగా వత్తింది!

"యస్- ఐ అండర్‌స్టాండ్! ప్రేమ కూడా ఒక బాంబులాంటిది అమెరికా అంత సంపన్నురాలివి నీవు- హిరోషిమా లాంటి పేద హీరో మీద అనూహ్యంగా ఓ ఉదయం ఇలా పేస్తే అతని పరిస్థితి అలాగే వుంటుంది త్వరలో కోలుకుని ఆధునిక జపాన్‌లా తయారవుతాడులే బేబీ, అప్పుడు అతని స్పీడ్ అందుకోడం కోసం నీవే పరిగెత్తుతావ్!"

"అబ్బా- ఏం పోలికలే ఇక ఆపేయ్!

సంధ్య మాటలకు కారుడోర్ తీస్తూ షీలా పకపకా నవ్వింది!

ఇద్దరూ రెండు కార్లలో దూసుకుపోయారు

**** **** ****

ఇంకా వుంది



మినార్ ఫ్యాన్లు - ఎవరైతే మచ్చలేని పనితనమొక్కటే నిజమైన గ్యారంటిగా, నమ్మి కోరుకుంటారో-వారి కోసమే..!

MINAR
ఇంటిని మైమరపించేది

మినార్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్
134 1వ అంతస్తు చంద్రలోక్ కాంప్లెక్స్ సరోజినీదేవి రోడ్
సికింద్రాబాద్-500 003 ఫోన్ 844992 841341

సరిహద్దు రేఖపై సమితి పెత్తనం లేదు

న్యూఢిల్లీ, మార్చి 16 కాశ్మీర్‌లోవున్న ఐక్యరాజ్యసమితి పరిశీలకులకు అక్కడ వాస్తవాధీనరేఖను పరిరక్షించడంలో ఎటువంటిపాత్ర లేదని విదేశాంగశాఖమంత్రి శ్రీ ఐ కె గుజ్రాల్ అన్నారు

భారత భూభాగంలోకి అక్రమంగా చొచ్చుకువచ్చేందుకు పాకిస్తాన్ యిటీవల చేసిన ప్రయత్నంపై లోక్‌సభలో గురువారం వచ్చిన అనేక అనుబంధ ప్రశ్నలకు సమాధానంయిస్తూ మంత్రి పైవిధంగా అన్నారు. పాక్ ప్రయత్నాన్ని ఐక్యరాజ్యసమితి పరిశీలకుల దృష్టికి తీసుకువెళ్ళడం కానీ, లేదా యిటువంటి సంఘటనలను వివారించేందుకు వారి సహకారాన్ని కోరడంకానీ జరగలేదని ఆయన అన్నారు

1965 తరువాత కుదిరిన యుద్ధ విరమణ రేఖను అజమాయిషీచేసేందుకు సమితి పరిశీలకులను నియమించినట్లు ఆయన చెబుతూ 1971 యుద్ధం అనంతరం పాకిస్తాన్, భారతదేశాలు వాస్తవాధీనరేఖను గుర్తించి, దానికి కట్టుబడివున్నతరువాత ఐక్యరాజ్యసమితి పరిశీలకులను అక్కడ మిగిలివున్న బాధ్యతయేమీ లేదని - అన్నారు

ఉగ్రవాద బృందాలను ఉద్దేశించి సమితి పరిశీలకులు ఎందుకు ప్రవేశించారని బి కె పి.కి చెందిన శ్రీ మదన్‌లాల్ ఖురానా ప్రశ్నించారు వారు కాశ్మీర్‌లో వుండటాన్ని ప్రభుత్వం ఎందుకు అనుమతిస్తోందని కూడా ఆయన ప్రశ్నించారు వారు కాశ్మీర్‌లో వున్నంత మాత్రాన మనకు పోయేదేమీలేదని శ్రీ గుజ్రాల్ బదులిచ్చారు

భారత వ్యవహారాలలో జోక్యంచేసుకొంటున్నవారిని బహిష్కరించవలసిందిగా ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిని కోరాలని కొందరు కోపోద్రిక్తులైన సభ్యులు డిమాండ్‌చేయగా మంత్రి దానికి సమాధానం యివ్వకుండా మౌనంవహించారు

కాశ్మీర్‌పై పాకిస్తాన్ ప్రధాని శ్రీమతి బేనజీర్ భుట్టో చేసిన వ్యాఖ్యలను ప్రభుత్వం గమనించిందని శ్రీ గుజ్రాల్ శ్రీ చిత్తబను అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు కాశ్మీర్‌లో పాకిస్తాన్ యెటువంటి సాహసానికైనా పాల్పడితే అత్మరక్షణ చేసుకునే సామర్థ్యం, సంకల్పం భారత్‌కు ఉన్నాయని ఆయన అన్నారు

భారతదేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహించేందుకు ఆప్టన్ తిరుగుబాటుదారుల సహాయంతో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో 10 వేలమంది శిక్షణా యిచ్చే పథకం రూపొందించినట్లు వచ్చిన వార్తలను ప్రభుత్వం గమనించిందని ఆయన అన్నారు

కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవడంలో పాకిస్తాన్ శ్రద్ధను చూపకుండా కాశ్మీర్, పంజాబ్‌లలో ఉగ్రవాదులను ప్రోత్సహించడం దురదృష్టకరమని ఆయన అన్నారు

కాశ్మీర్ ప్రజల హక్కులకు భంగం కలిగేవిధంగా భారతప్రభుత్వం అక్కడ అణచివేత చర్యలను చేపడుతున్నట్లు పాకిస్తాన్ తమ దేశ దూరదర్శన్, ఆకాశవాణిలలో తప్పుడుప్రచారం చేస్తోందని మంత్రి అన్నారు ఇది యిరుదేశాల మైత్రి బాంధవ్యాలకి అవరోధంగా పరిణమించగలదని, సిమ్లా ఒప్పందాన్ని ఉల్లంఘించడం మాత్రమే కాగలదని పాకిస్తాన్‌ను హెచ్చరించినట్లు ఆయన తెలిపారు.

ఈనాటి బంధమేనాటిదో! పాటిల్ గారిపాట్లు ఎవరికెరుక?

బెంగుళూరు, మార్చి 16

కర్ణాటకలోని వీరేంద్రపాటిల్ ప్రభుత్వం వందరోజుల పాలనగురించి ఇంత తక్కువ వ్యవధిలో తీర్పుచెప్పడం అసాధ్యమే అయినా, ప్రభుత్వవిధానాలు గురించి మాత్రం చెప్పకోకతప్పదు

ప్రభుత్వ పనితీరు గురించి ఇంటా, బయటా విమర్శలు అప్పుడే మొదలయ్యాయి

ప్రజలలోని ఒకవర్గం ఆయనపాలన మంచిదని స్వచ్ఛమైనదని భావిస్తుండగా, ప్రభుత్వ విధానాలు లోపభూయిష్ఠంగా ఉన్నాయని మరికొంతమంది భావిస్తున్నారు

ప్రధానసమస్యలు పరిష్కారంకాకుండా ఉండాలని భావించేవారు కొందరు ఆయనకు పనిచేయాలని చూస్తున్నారు

"కొంతమంది ప్రచారంచేస్తున్నట్టు నాకు అధికారులను బదిలీచేసే ఉద్దేశ్యంగానీ, నిర్ణయాలను వాయిదావేసే ఉద్దేశ్యంగానీ లేద"ని ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ పేర్కొన్నారు

ముఖ్యమైన విషయాలపైన నిర్ణయాలుచేసే శక్తిఉన్నట్లు ఇప్పటివరకు శ్రీ పాటిల్ రుజువుచేసుకోలేదు చిరకాలంగా పేచిచూస్తున్న మంత్రివర్గ విస్తరణ ఇంతవరకు జరగలేదు భూమి, సారాకుంభకోణాలలో ఇరుక్కున్న గత ప్రభుత్వ నేతలపై ఇంతవరకు విచారణ జరగలేదు రైతులకు అప్పులు మంజూరు చేయడంలో జాప్యం లాంటి సమస్యలు పరిష్కరించలేదు పంచాయితీ ఎన్నికలు నిర్వహించడంలో గట్టిపట్టుదలను కనబరచటంలేదు కొద్దిరోజులు జరిగిన రాష్ట్రప్రభుత్వోద్యుగుల సమ్మెను పరిష్కరించడంలో సరియైన పరిణతిని ప్రదర్శించలేదు

18 సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చిన శ్రీ పాటిల్ రాజకీయ, అధికార యంత్రాంగాన్ని మార్చడంలో అశక్తతను కనపరుస్తున్నారు పార్టీలో ఇతర నాయకులతో ఆయన ఇంకా సత్సంబంధాలను ఏర్పరచుకోలేదు ఇంకొక సమస్య ఏమిటంటే పార్టీలోని అగ్రనాయకులు ఆయనతో ముభావంగా వుంటున్నారు

చాలామంది మంత్రివర్గ విస్తరణగురించే చర్చించుకుంటున్నారు ఇప్పుడు 10 మందితోవున్న మంత్రివర్గ ప్రభుత్వవిధులను నిర్వహించటం కష్టసాధ్యమని శ్రీ పాటిల్ చాలాసార్లు చెప్పుతూనే వున్నారు. అయినా మంత్రివర్గ విస్తరణను వాయిదావేసుకుంటునే వస్తున్నారు మంత్రి వర్గవిస్తరణ గురించి చాలాసార్లు పత్రికా విలేకరులసమావేశంలో సంజాయిషీ ఇస్తూనే ఉన్నారు ఇటీవల ఢిల్లీ నుండి తిరిగివచ్చిన తర్వాత కూడ అదేరకమైన సంజాయిషీ ఇచ్చారు

పార్టీ అధిష్ఠానవర్గం సమావేశంలో ప్రధానంగా కాశ్మీరుసమస్యనే చర్చించారని, ఈ విషయం గురించి మాట్లాడటానికే సమయం లేదని అన్నారు అధిష్ఠానవర్గం తనను దశలవారీగా మంత్రివర్గాన్ని విస్తరించమని చెప్పిందని, కానీ తను దానిని వ్యతిరేకించినట్టు ఆయన చెప్పారు మంత్రి వర్గంలో లేని కొందరు నాయకులు తనకు వ్యతిరేకంగా ప్రచారంచేస్తున్నారని శ్రీ పాటిల్ ఆరోపించారు

రాజ్యసభకు ఎన్నుకోవాల్సిన అయిదుగురి ఎంపిక విషయంలో [illegible] వారిని ఇక్కడ రుద్దవద్దని [illegible]నవర్గానికి తెలియజేశామని ఆయన చెప్పారు

ఇంకొక చికాకు కలిగించే విషయమేమిటంటే కర్ణాటక రాష్ట్రపార్టీ అధ్యక్షులు శ్రీ ఆస్కార్ ఫెర్నాండెజ్ రాజీనామా! ఈ అన్ని సమస్యలతో నూరు రోజులు దాటిన ఈ ప్రభుత్వం ముందుముందు ఏవిధమైన పరిణామాలను ఎదుర్కోనున్నదో వేచి చూడాల్సిందే

నాగరకర్నూల్ మండలంలో గ్రామీణాభివృద్ధి పథకం

నాగర్‌కర్నూల్, మార్చి 16

ఈ ఆర్థిక సంవత్సరం నాగర్‌కర్నూల్ మండలంలోని 9 గ్రామాలలో సమీకృత గ్రామీణాభివృద్ధి పథకాన్ని అమలు జరుపుతున్నట్లు నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు శ్రీ వి. మోహన్‌గౌడ్ తెలిపారు

ఇటీవల జరిగిన నాగర్‌కర్నూల్ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ సంగతి తెలిపారు సమీకృత గ్రామీణాభివృద్ధి పథకం క్రింద రెండువందల పదిహేడు మంది లబ్దిదారులకు వివిధ పనులు చేపట్టటంకుగాను మంజూరు లభించగా అందులో ఇప్పటివరకు 152 మందికి మూడు లక్షల ముప్పదిమూడువేల రూపాయల సబ్సిడీ అందచేసినట్లు మిగతవారికి కూడ త్వరలో వివిధ వృత్తులు చేపట్టటంకు సహాయము అందించనున్నట్లు ఆయన తెలిపారు. విద్యాకార్యక్రమాలను సమీక్షిస్తూ ప్రతిపాఠశాలలో సందర్శన రిజిష్టరు సంతకం చేయుటకొరకు ఉంచవలసిందిగా మండల విద్యాశాఖాధికారిని కోరారు నాగర్‌కర్నూల్ మండలంలోని పాఠశాలలకు మంజూరు అయిన దృశ్య, శ్రవణ యంత్రపరికరాలకు విద్యుత్‌కనెక్షన్‌లు త్వరగా ఇప్పించే ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత విద్యాశాఖాధికారిని, విద్యుత్‌శాఖ అధికారిని కోరారు దృశ్య శ్రవణ యంత్రపరికరాలను ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో భద్రపరచవలసిందిగా ఆదేశించగా వాటిని ప్రధానోపాధ్యాయులు భద్రపరచుటకు సముచిత చూపటంలేదని మండల విద్యాశాఖాధికారి తెలిపారు

సర్వసభ్యసమావేశానికి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ బి తిరుపతిరెడ్డి అధ్యక్షత వహించారు గ్రామాలలో వచ్చే వేసవిలో మంచినీటి ఎద్దడిని తట్టుకొనుటకుగాను గ్రామాలలోని చెడిపోయిన బోరుబావుల వివరాలు, క్రొత్తగా త్రవ్వే బోరుబావుల వివరాలు తెలుపుతూ మూడు రోజులలోగా పూర్తి వివరాలతో ప్రతిపాదనలు సంపాలని సర్పంచ్‌లందరిని కోరారు ప్రతిపాదలన్నింటిని తక్షణమే జిల్లా యంత్రాంగానికి సమర్పించి అవసరమైన మంజూరు కోరటం జరుగుతుందని మండలాధ్యక్షులు తెలిపారు

సాధారణ నిధులక్రింద రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టుటకుగాను మండలంలో మొత్తము 7 రోడ్లు తీసుకోవడం జరిగిందని, అందులో అయిదు రోడ్డుపనులు పూర్తి అయినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీ పి సుదర్శన్ తెలిపారు అంతేకాకుండ పాఠశాల భవనాల మరమ్మత్తు పనులకుగాను 20 పాఠశాలలను నిర్దేశించగా ఇప్పటివరకు 18 పాఠశాలల మరమ్మత్తు పనులు

పూర్తి చేయడం జరిగిందని, మైనర్ ఇరిగేషను క్రింద నాలుగు ఛెరువులకుగాను రెండు చెరువుల పనులు పూర్తి అయినట్లు ఆయన తెలిపారు షెడ్యూల్డు కూలాల కార్యాచరణ పథకం క్రింద ఈ ఆర్థిక సంవత్సరం 62 మందికి వివిధ పథకాల క్రింద ఆర్థిక సహాయం అందచేయుటకు జిల్లా షెడ్యూల్డు కులాల సేవాసహకార సంస్థ మంజూరు ఇచ్చిందని అందులో ఇప్పటివరకు 45 మంది వివిధ వృత్తులు చేపట్టుటకు 20 శాతం మార్జిన్‌మనీ క్రింద 38,480 రూపాయలు మంజూరు అయినట్లు మండల అభివృద్ధి అధికారి తెలిపారు

జీవనధార పథకం క్రింద మండలానికి 21 బావులు మంజూరు అయ్యాయని అందులో 10 బావుల త్రవ్వకం పనులు పూర్తి అయ్యాయని మిగత 11 బావులు మధ్యలో బండరాయి పడటం వలన అవి అసంపూర్తిగా మిగిలిపోయాయని అందుకుగాను ప్రత్మామ్నాయ ఏర్పాట్లకుగాను ఇన్‌వెల్‌బోర్‌లు వేయుటకుగాను తిరిగి ప్రతిపాదనలు పంపబడినట్లు సంబంధిత అధికారి తెలిపారు అంతేకాకుండ ఆరు సామూహిక బావులు మంజూరు అయినట్లు అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు

సన్నకారు, చిన్నకారు రైతులందరికి ప్రభుత్వ సబ్సిడీపై స్ప్రేయర్లు, డస్టర్లు, పూట్ స్ప్రేయర్లు సరఫరా చేయుటకు ప్రతిపాదనలు పంపవలసిందిగ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీ జంగిరెడ్డి వ్యవసాయ నమీక్షలో తెలిపారు రైతులు తక్కువసమయంలో ఎక్కువ పంట దిగుబడిని సాదించుటకు మండలంలో అరుణ ఆముదముతో సమానంగా దిగుబడినిచ్చే 48-1 రకము, గుజరాత్ గచ్ రకమునకు చెందిన ఆముదము విత్తనాలు పాలెంలోని వ్యవసాయ పరిశోధనా క్షేత్రంలో సిద్దంగా ఉన్నాయని, గ్రామాలలోని రైతులు ఈ పంటలను పండించదలుచుకుంటే వెంటనే ప్రతిపాదనలు పంపినట్లయితే సబ్సిడీపై విత్తనాలను సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు

ఈ సంవత్సరము వచ్చే మే మాసం నుండి దేశంలో జనాభా లెక్కల శాతము సేకరణ కార్యక్రమం మొదలవుతుందని, జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రతి గ్రామపంచాయతి ప్రతి ఇంటికి విధిగ ఇంటినెంబరు కేటాయించి అట్టి వివేదికను తక్షణమే సమర్పించవలసిందిగ పంచాయతీ విస్తరణ అధికారి శ్రీ రామచంద్రయ్య సర్పంచ్‌లను కోరారు

విద్యుత్ కార్యకలాపాలను సమీక్షిస్తూ నాగర్‌కర్నూల్ మండలంలో దశలవారీగా 13 గంటలపాటు విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్నట్లు సంబంధిత అధికారి తెలిపారు

మహిళ, శిశు సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా వనపట్ల గ్రామంలో ఒక కుట్టు శిక్షణ కేంద్రాన్ని మంజూరు చేయుటకు సమావేశము ఆమోదము తెలిపిరది పెద్దముద్దునూరు, శ్రీపురం గ్రామాలలో డాక్రా పథకం క్రింద నిస్సహాయులైన మహిళలకు వివిదవృత్తుల ద్వారా పనులు చేసుకొనుటకుగాను 30 వేల రూపాయలు మంజూరు అయ్యాయని డాక్రా పథకం కార్యక్రమాల పర్యవేక్షకురాలు తెలిపారు ఈ నిధులతో అప్పడాలు, సబ్బులు, పుస్తకాలు, బైండ్ చేయడం, రొట్టెలు తయారు చేయుటకు గాను శిక్షణ ఇస్తారు ఇలాంటి ఉత్పత్తి కార్యక్రమాలలో మహిళలకు శిక్షణ ఇవ్వటం వలన వారి బ్రతుకు వారు బ్రతకగలుగుతారు ఈ శిక్షణ పొందిన స్త్రీలు స్వయం ఉపాధిపథకం క్రింద ఆర్థికసహాయాన్ని పొందవస్తు ఉత్పత్తిలో పాల్గొంటారని ఆమె తెలిపింది

బీజింగ్‌కు అమెరికా ప్రధాన శత్రువా?

వాషింగ్టన్, మార్చి 16 బీజింగ్ జాతీయ ప్రధాన శత్రువుగా చైనా నాయకుడు శ్రీ డెంగ్ జియావోపింగ్ ఒక రహస్య జాబితాలో పేర్కొన్నట్లు అమెరికా టెలిఫోన్ సంస్థ సి బి ఎస్ పేర్కొంది

శ్రీ డెంగ్ చెప్పుండగా రాసిన ఒక రహస్య టెలిగ్రాం తమకు దొరికిందని, మానవ హక్కులపై అమెరికా నుండి మరింత వత్తిడి రాగలదని గ్రహించవలసిన చైనా కమ్యూనిస్టు పార్టీ అధికారులకు ఆయన చెప్పినట్లు సి బి ఎస్ బుధవారంనాడు పేర్కొంది



భారతమంటే టీవి భారతమే

పూనే, మార్చి 16

ప్రస్తుతం దూరదర్శన్‌లో ప్రసారమయ్యే కథలు, సీరియల్స్ అంత ప్రోత్సాహకరంగా ఉండటంలేదు కాని టెలివిజన్ మహాభారతాన్ని మరారీలో నాలుగు భాగాలుగా విభజించి వివిధ రంగుల బొమ్మలతో ముద్రించబడిన పుస్తకం త్వరలో మార్కెట్లోకి రాబోతోంది

స్థానికభాషలోని అన్ని గ్రంథాలకంటే ఈ మహాభారత్ గ్రంథం అత్యంత ప్రాముఖ్యతను పొందవచ్చు ఇటువంటి కీర్తి ప్రతిష్ఠలను తెచ్చిపెట్టే కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత కల్పనాముద్రణాలయానికి చెందిన సిఎన్‌అలియాస్ అన్నా లాత్కార్‌కు దక్కుతుంది

శ్రీ లాత్కార్ ఇతని ఇద్దరు కుమారులకలిసి 10 జాతీయ అవార్డులను, 20 రాష్ట్రీయ అవార్డులను గెల్చుకొన్నారు ముద్రణలో వారికిగల ప్రావీణ్యతకు ఈ అవార్డులు లభించాయి మహాభారతాన్ని నాలుగు వాల్యుములుగా ముద్రించాలని వారు చేపట్టిన పథకంలో భాగంగా 30 లక్షల ఖర్చుతో మొదటి వాల్యూమ్‌ను పూర్తిచేశారు ఈ మొదటి భాగాన్ని మార్చి 27వ తేదీన బొంబాయిలోని నెహ్రూ కేంద్రంలో మహారాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి శ్రీ సుశీల్‌కుమార్‌సింద్ ఆవిష్కరిస్తారు మహాభారత్ హిందీ సీరియల్ రచయిత డా రాహి మాసుమ్‌రాజా, నిర్మాత బి ఆర్ చోప్రా, సంగీత రచయిత పండిట్ నరేంద్రశర్మ, పాండవ, కౌరవులు వారి కుటుంబసభ్యులు ఈ గ్రంథావిష్కరణకు హాజరౌతారు

ఈ పథకానికి సంబంధించిన సర్వ హక్కులు "లాత్కార్-పార్వర్" పబ్లికేషన్స్‌కే చెందుతాయి ఈ గ్రంథం చివరి భాగాన్ని కూడా దీపావళినాటికి విడుదల చేస్తారు

ఎవ్వరూ ఇంతవరకూ రూపొందించలేని గొప్ప గ్రంథంగా ఈ మహాభారత్ ముద్రణ ప్రజలకు అందబోతుంది

మొత్తం 3వేల ఫోటోల నుండి ముఖ్యమైన 15 వందల ఫోటోలను బి ఆర్ చోప్రా ఎంపిక చేశారని ఈ సంక్షిప్త చిత్రాలతో మహాభారతం పూర్తి కథ అర్థమయ్యేలా ఈ ఫోటోల ఎంపిక జరిగిందని శ్రీ లాత్కార్ తెలియజేశారు

దూరదర్శన్ హిందీ మహాభారతాన్ని ప్రముఖ సాంఘిక శాస్త్రవేత్తలు ఎస్ ఎమ్ గార్గ్, డా శకుంతలా లాత్కార్‌లు మరారీలోకి అనువదించారు

మహాభారతం సంగీతాన్ని ప్రముఖ కవయిత్రి శిరిష్‌పామ్ హిందీ నుండి మరారీలోకి అనువదించారు ఈమె ప్రముఖ మరారీ రచయిత, జర్నలిస్టు స్వర్గీయ, ఆచార్య పి కె అత్రే కుమార్తె

మహాభారత గ్రంథం ఒక్కొక్క భాగం 400 పేజీలు 300 ఫోటోలు కలిగి ఉంటుంది

93 నాటికివాడకంలో విశాఖ ఉక్కు

న్యూఢిల్లీ, మార్చి 16

విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో ఉత్పత్తయ్యే ఉక్కును 1993 నాటికి పూర్తిగా ఉపయోగించుకునే స్థాయికి చేరుకుంటామని ఉక్కు, గనుల శాఖా మంత్

బడ్జెట్ ప్రసంగం పూర్తి పాఠం

(6వ పేజీ తరువాయి)

సభ్యులకు గుర్తుండే వుంటుంది. స్వయం ఉపాధి పథకాలను పునరుజ్జీవింపజేసి, స్థిరమైన ఆదాయం లభించే విధంగా వాటి పరిధిని విస్తరించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని కూడా గౌరవనీయులయిన సభ్యులు గవర్నర్ గారి ప్రసంగం ద్వారా గ్రహించే వుంటారు. విద్యావంతులయిన నిరుద్యోగుల సమస్యకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రంలోని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేయించుకున్న నిరుద్యోగులు సుమారు 28 లక్షల మంది వున్నారు. వ్యవస్థీకృత రంగం; మౌలిక సదుపాయాలు; ప్రజా పాలన; అవ్యవస్థీకృత సర్వీసులు - వీటన్నిట్లోనూ కలిపి సంవత్సరానికి లక్ష మంది కన్నా ఎక్కువ ఉద్యోగాలు లభించవు. అందువల్ల, నూతన సాంకేతిక విధానాలనూ సాధనాలనూ రూపొందించి, ఉపాధి అవకాశాలు కల్పించవలసి వుంటుంది. పెద్ద ఎత్తున స్వయం ఉపాధి పథకాలు చేపట్టడమొక్కటే ఇందుగ్గల అవకాశం. ఆర్థిక వ్యవస్థ మొత్తపు కార్యకలాపాల ద్వారా ఉపాధి ఏర్పడుతుంది; అయితే ఇందుకవసరమైన శక్తులను సరియైన మార్గంలో నడిపించడంలో ప్రభుత్వం ఉత్ప్రేరకంగా పని చేస్తుంది. ఇందు కోసం - మరింత పెద్ద ఎత్తున, మరింత విస్తృతంగా స్వయం ఉపాధి కార్యక్రమాలను చేపట్టడానికి గల విధానాలను రూపొందించేందుకు గాను ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది. ప్రయోజనకరమైన ప్రావీణ్యాన్ని పెంపొందించడానికీ, స్వశక్తిపై ఆధారుడి ఆదాయాన్నిచ్చే ఆస్తుల మూల పెట్టుబడికీ, సబ్సిడీలు సమకూర్చడానికీ తీసుకోవలసిన చర్యలను ఈ సంఘం ఇప్పటికే సూచించింది.

ఈ కార్యక్రమాల కోసం 1990-91 బడ్జెట్‌లో 25 కోట్ల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో 20 కోట్ల రూపాయలు వ్యవస్థాపరమైన పెట్టుబడులలో పాటు మార్జిన్ మనీగా ఇవ్వడానికీ, మిగతా 5 కోట్ల రూపాయలు మౌలిక సదుపాయాలు, శిక్షణా సౌకర్యాల అభివృద్ధికీ వినియోగించడం జరుగుతుంది. శిక్షణా సౌకర్యాలను మెరుగుపర్చే కృషిలో ఆర్థిక సంస్థలు కూడా పాల్గొనే అవకాశం వుంది. ఈ కార్యక్రమాల వల్ల 1990-91లో సుమారు లక్ష మందికి- ప్రయోజనం లభించ గలదని భావిస్తున్నాం.

రోడ్లు - రవాణా

ప్రస్తుత సంవత్సరంలో రోడ్లకు కేటాయించిన ప్రణాళికా పెట్టుబడి 20 కోట్ల 50 లక్షల రూపాయలు కాగా, 1990-91 బడ్జెట్‌లో ఇందు కోసం 30 కోట్ల రూపాయలు కేటాయించిన విషయం గౌరవ నీయులయిన సభ్యులకు సంతోషం కలిగించ గలదు.

రోడ్లు, భవనాల శాఖ 34 వేల 252 కిలో మీటర్ల పొడవు గల రాష్ట్ర రహదారులనూ ప్రధాన జిల్లా రోడ్లనూ నిర్వహిస్తోంది. ఇవి కాక ఇటీవల - 6459 కిలో మీటర్ల జిల్లా పరిషత్తు రోడ్లను కూడా రోడ్లు, భవనాల శాఖకు బదలాయించడం జరిగింది.

ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణ సహాయంతో 70 కోట్ల రూపాయల ఖర్చుతో హైదరాబాద్ - కరీం నగర్ - రామగుండం రోడ్డు పునరుద్ధరణ, అభివృద్ధి పనులు 1990-91లో చేపట్టడం జరుగుతుంది.

చింపినాడ వద్ద పశ్చిమ గోదావరిపై 18 కోట్ల రూపాయల ఖర్చుతో లిఫ్ట్ నిర్మాణాన్ని మంజూరు చెయ్యడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వమూ, మానె, ఖనిజ నాయ సంఘమూ ఈ ఖర్చును భరిస్తాయి.

ఆసియా అభివృద్ధి బ్యాంకు సహాయంతో కాకినాడ - రాజా నగరం (64 కి.మీ.) రోడ్డును అభివృద్ధి పర్చాలని సంకల్పించడం జరిగింది. ఇందుకు సంబంధించిన సాధ్యాసాధ్య నివేదిక తయారౌతోంది. ఆసియా అభివృద్ధి బ్యాంకు ఆమోదం లభించిన తర్వాత, 1990-91లో ఈ పనిని చేపట్టవచ్చు.

హైదరాబాద్ నగర ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే ఉద్దేశ్యంతో 2 కోట్ల 25 లక్షల రూపాయలు ఖర్చుతో గచ్చిబౌలి ఇంటర్మీడియేట్ రింగ్ రోడ్ నిర్మాణాన్ని మంజూరు చెయ్యడం జరిగింది. లింక్ రోడ్డు నిర్మాణంతో పాటు 4 కోట్ల 70 లక్షల రూపాయల ఖర్చుతో ఎల్‌బీ రింగ్ రోడ్డును తగు రీతిలో అభివృద్ధి పర్చడం జరుగుతోంది.

సేద్యపునీరు, విద్యుచ్ఛక్తి, సాంఘిక సేవా రంగాలకు పెట్టవలసి వున్న పెట్టుబడులు పోగా, రోడ్డు కమ్యూనికేషన్లను మెరుగు పర్చడానికి కావలసిన పెట్టుబడులను పెంచడానికి అంతగా వనర్లు మిగలవన్న వాస్తవాన్ని గౌరవనీయులయిన సభ్యులు గ్రహించ గలరని నేను విశ్వసిస్తున్నాను. ఈ రంగంలో వినియోగానికి గాను - బడ్జెట్ వెలుపలి వనర్లను సమీకరించ వలసిన అవసరమూ, ఆ విధంగా చెయ్యగల అవకాశమూ వున్నాయి. అందువల్ల కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు జారీ చేసే బాండ్ల మాదిరిగా రోడ్ బాండ్లు జారీ చెయ్యడానికి అనుమతి ఇవ్వాలిందని కోరుతూ మన ముఖ్యమంత్రి గారు కేంద్ర ఆర్థిక మంత్రిగారికి లేఖ వ్రాశారు. ఈ బాండ్లు కొనడానికి ప్రజలు ముందుకొచ్చిన ప్రాంతాల్లో రోడ్లను మెరుగు పర్చడానికి పరిష్కారం చెయ్యడానికీ ఈ పథకం వీలు కలిగిస్తుంది. ఆయా ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి గాను బాండ్ల ద్వారా సేకరించిన దానికి సరిసమానమైన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. ఈ బాండ్లపై ప్రజలు ఉదారంగా పెట్టుబడి పెట్టేందుకు ఈ పథకం ప్రోత్సాహకరంకాగలదని నేను విశ్వసిస్తున్నాను.

రవాణా రంగంలో - ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ సమర్థవంతమైన కృషి కొనసాగిస్తోంది. వాహన వినియోగం 291 కిలో మీటర్ల నుంచి 295 కిలో మీటర్లకూ స్లీట్ వినియోగం 95.50 శాతం నుంచి 96.29 శాతానికి పెరిగింది. విజయవాడలో సిటీ బస్సులను జాతీయం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న సాహసవంతమైన నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమైంది.

రేవులు

నౌకల్లోకి నేరుగా సరుకులు ఎత్తడానికి దింపడానికి వీలుగా బెర్త్ సౌకర్యాలు గల లోతు జలాల రేవుగా కాకినాడ రేవును అభివృద్ధి పర్చే పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ రేవు స్థాయిని పెంచి ఆధునికం చెయ్యడం వల్ల - ఈ రేవు ద్వారా నెల్లే సాంప్రదాయిక ఉత్పత్తులు, ఇతర సరుకుల రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా ఆ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికి తోడ్పాటు కూడా లభిస్తుంది.

ఈ రేవును అభివృద్ధి పర్చడంలో భాగంగా - మూడు లోతు జలాల బెర్త్‌ల నిర్మాణం, ఓడలు రేవులోకొచ్చే కాలువలో 3.3 కిలో మీటర్లు డ్రెడ్జింగ్ జరపడం; సేవిగేషనల్ ఎయిడ్స్, మొబైల్ క్రేన్స్, రోడ్లు, అప్రోచ్ బ్రిడ్జిల వంటి అనుబంధ సౌకర్యాలు సమకూర్చడం మొదలైన పనులన్నీ వుంటాయి. ఇందుకు మొత్తం 124.08 కోట్ల రూపాయల మేరకు పరిపాలనా సంబంధమైన మంజూరు లభించింది. ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణ సహాయంతో ఈ పథకాన్ని అమలు పర్చడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టు కోసం 1990-91 బడ్జెట్‌లో 5 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

సాంఘిక సంక్షేమం

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, వెనుకబడినతరగతుల వారి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్న ఆశయానికి మా ప్రభుత్వం కట్టుబడి వుంది. ప్రస్తుత సంవత్సరంలో షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులు; వెనుక బడిన తరగతుల సంక్షేమానికి ప్రణాళిక కింద 259.38 కోట్ల రూపాయలు కేటాయించగా, 1990-91లో 296.91 కోట్ల రూపాయలు కేటాయించిన విషయం గౌరవనీయులయిన సభ్యులు గ్రహించ గలరు. దీనికి అదనంగా నేనింతకు ముందే ప్రస్తావించినట్లుగా - గిరిజన ప్రాంతాల సత్వరాభివృద్ధి కోసం 1990-91 బడ్జెట్‌లో 23 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులూ; స్టైపండ్లు; పాఠ్య గ్రంథాల సరఫరా; ఆర్థికాభివృద్ధికి సహాయ పథకాల వంటి పథకాలను మరింత శక్తివంతంగా అమలు పర్చడం జరుగుతుంది.

షెడ్యూల్డు కులాల విద్యార్థులకు ప్రస్తుత సంవత్సరంలో 15.34 కోట్ల రూపాయలు కేటాయించగా, 1990-91లో ప్రణాళిక కింద 6 కోట్లూ, ప్రణాళికేతర ఖర్చుగా 17.85 కోట్లూ - మొత్తం 23 కోట్ల 85 లక్షల రూపాయలు ఖర్చు పెట్టాలని సంకల్పించాం. స్కాలర్‌షిప్పులు మంజూరు చెయ్యడంలోనూ పంపిణీ చెయ్యడంలోనూ జరుగుతున్న జాప్యాన్నీ, అక్రమాలనూ అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్న విషయాన్ని ఈ సందర్భంలో సభవారి దృష్టికి తీసుకొస్తున్నాను. స్కాలర్‌షిప్పులు నెలవారీగా సకాలంలో అందేట్టు చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న ప్రభుత్వ హాస్టళ్లు మొత్తం రాష్ట్రంలో 2210 వున్నాయి; వీటిలో మొత్తం 2 లక్షల 26 వేల 390 మంది విద్యార్థులుంటున్నారు. ఈ హాస్టళ్లకు గాను 1990-91 బడ్జెట్‌లో 51.84 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలు 68 వున్నాయి. వీటిలో 19 వేల 320 మంది విద్యార్థులున్నారు. వీటిలో అనేక పాఠశాలల్లో నూటికి నూరు మంది విద్యార్థులు కృతార్థులయ్యారు. ఈ పాఠశాలలకు గాను బడ్జెట్‌లో 13 కోట్ల 79 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

బలహీన వర్గాల విద్యార్థులకు బోధించే విద్యా ప్రమాణాలు పెంచడంలో రెసిడెన్షియల్ పాఠశాలలు ఎంతో కృషి జరిపిన విషయం గౌరవనీయులయిన సభ్యులకు తెలుసు. ఈ విద్యా ప్రమాణాలను ఇంటర్మీడియేట్ వరకూ కొనసాగించి, పట్టభద్ర స్థాయిలో విద్యార్థులు ప్రొఫెషనల్ కోర్సుల్లోనో మేలయిన ఇతర కోర్సుల్లోనో చేరడానికి వీలుగా, రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లోనూ మూడు సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు నెలకొల్పాలని సంకల్పించడం జరిగింది. వీటిలో బాలికల కోసం ఒక సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను 1990-91లో ప్రారంభించడం జరుగుతుంది. ఈ మూడు సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల కోసం 81 లక్షల రూపాయలు కేటాయించాలని ప్రతిపాదించడం జరిగింది.

షెడ్యూల్డు కులాల విద్యార్థులు సాంకేతిక పరమైన ఉద్యోగాలు సంపాదించడానికి గల అవకాశాలు మెరుగు పర్చేందుకు గాను - ప్రభుత్వం మూడు రెసిడెన్షియల్ పాలిటెక్నిక్‌లూ, మరో మూడు రెసిడెన్షియల్ పారిశ్రామిక శిక్షణా సంస్థలూ నిర్వహిస్తోంది. 1989-90లో మెదక్ జిల్లా హత్నూరులో ఒక పారిశ్రామిక శిక్షణా సంస్థ స్థాపనను ప్రభుత్వం మంజూరు చేసింది. రెసిడెన్షియల్ పాలిటెక్నిక్‌లూ, పారిశ్రామిక శిక్షణా సంస్థలకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పన కోసం 1990-91 సంవత్సరానికి 2 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

బీదవారూ, దారిద్ర్య రేఖ దిగువన జీవిస్తున్న నిరుపేదలూ అయిన షెడ్యూల్డు కులాల కుటుంబాల ఆర్థికాభ్యుదయంలో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సంస్థ ప్రముఖ పాత్ర నిర్వహిస్తోంది. సుమారు 2 లక్షల కుటుంబాలకు సహాయం అందించడానికి గాను ఈ సంస్థకు మూల పెట్టుబడిగా ప్రణాళిక కింద 1990-91లో నాలుగు కోట్ల 59 లక్షల రూపాయలు కేటాయించడం జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇందుకు సరిసమానమైన మొత్తం లభిస్తుంది.

గిరిజనుల ఆర్థికాభివృద్ధికీ, సంక్షేమానికీ కూడా ప్రత్యేక ప్రాధాన్య మివ్వాలన్నది మా ప్రభుత్వ ఆశయం. ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజనుల అభివృద్ధి విధానాలు రూపొందించడంలో - వారు నివసించే వేరు వేరు ప్రాంతాలు, జీవన ప్రమాణాలూ, మానవ వనర్లూ, సహజ వనర్లూ మొదలైన విషయాలను పరిగణించవలసి వుంటుంది. గిరిజనాభివృద్ధి పథకాలను స్థూలంగా - విద్యా పథకాలు; ఆర్థికాభివృద్ధి పథకాలు; ప్రభుత్వ రంగ సంస్థలకు సహాయం; ఇతర పథకాలుగా వర్గీకరించ వచ్చు.

1990-91 బడ్జెట్‌లో ప్రతిపాదించిన నూతన పథకాలు: (అ) కొత్తగా అయిదు ఆశ్రమ పాఠశాల ప్రారంభం; (ఆ) ఇప్పుడున్న పెద్ద హాస్టళ్లను విడగొట్టడం ద్వారా కొత్తగా 30 కొత్త హాస్టళ్ల ప్రారంభం; (ఇ) సాధ్యమైన వంత మంచి పాఠశాలల్లో కొత్తగా వెయ్యి సీట్ల కేటాయింపు; (ఈ) ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థి - ఉపాధ్యాయ సంఖ్యా నిష్పత్తిని తగ్గించడానికి గాను 256 ఉపాధ్యాయ పోస్టులు సృష్టించడం; (ఉ) గిరిజన సమగ్రాభివృద్ధి సంస్థ లేని ప్రాంతాల్లో 5 వందల ఎకరాల్లో తోటల పెంపకం.

వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ప్రస్తుత సంవత్సరంలో 55 కోట్ల 75 లక్షల రూపాయలు కేటాయించగా, 1990-91లో మొత్తం 67 కోట్ల 37 లక్షల రూపాయలు కేటాయించడం జరుగుతోంది. వెనుకబడిన తరగతుల హాస్టళ్లు; మత్స్యకారుల పిల్లల కోసం ఆశ్రమ పాఠశాలలు; వడ్డెరలకు ఆశ్రమ పాఠశాలలు; మొదలైన ఇప్పటి పథకాలన్నిటినీ వచ్చే సంవత్సరంలో కూడా కొనసాగించడం జరుగుతోంది.

అర్హులయిన వెనుకబడిన తరగతుల వారి అభ్యుదయానికి గాను ఆర్థిక సహాయ పథకాలు అమలు పరిచే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ 1990-91లో 400 లక్షల రూపాయలు మార్జిన్ మనీగా ఇచ్చి, 40 వేల కుటుంబాలకు సహాయం చెయ్యాలని సంకల్పించింది. ప్రస్తుత సంవత్సరంలో ఈ సంస్థ 314 లక్షల 50 వేల రూపాయల మేరకు మార్జిన్ మనీ సమకూర్చింది.

బలహీన వర్గాలకు ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని సత్వరం చేసే ఉద్దేశ్యంతో కొత్తగా భూములు తీసుకోవడంపై వున్న నిషేధాన్ని ప్రభుత్వం సడలించింది. షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులు; వెనుక బడిన తరగతుల వారికీ, ఇతర పేద వర్గాలకూ ఇళ్ల స్థలాలివ్వడానికి అవసరమైన భూసేకరణకు గాను 1990-91 సంవత్సరానికి 11 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

మెరుగయిన మౌలిక సౌకర్యాలూ మంచి వసతి గల శాశ్వత నివాసాన్ని కల్పించే ఉద్దేశ్యంతో బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించాలని ప్రభుత్వం సంకల్పించింది. పట్టణ ప్రాంతాల్లోని బీదవారికి ఇళ్ల నిర్మాణంతో కలిపి, బలహీన వర్గాల గృహనిర్మాణ కార్యక్రమాన్ని అమలు పర్చడానికి గాను 1990-91 వార్షిక ప్రణాళికలో 39 కోట్ల 97 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ప్రస్తుత సంవత్సరపు సవరించిన బడ్జెట్ అంచనాల్లో కూడా ఇంతే మొత్తాన్ని కేటాయించడం జరిగింది. వచ్చే సంవత్సర కాలంలో ఈ మొత్తాన్ని పెంచడానికి మేము కృషి చేస్తాం. లబ్దిదారుల తరపున 'హడ్కో' (HUDCO) సంస్థకూ ఇతర ఆర్థిక సంస్థలకూ రుణాలు, వడ్డీల వాయిదాలు చెల్లించడానికి గాను ప్రణాళికేతర బడ్జెట్ కింద 50 కోట్ల 73 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమం కింద ఇప్పటికే లాభం పొందిన వారు చెల్లించవలసిన బకాయిలు వసూలు చెయ్యడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటే తప్ప, రానున్న సంవత్సరాల్లో ఈ కార్యక్రమాన్ని ఇదే రీతిలో కొనసాగించడం చాలా కష్టం కాగలదన్న వాస్తవాన్ని గౌరవనీయులయిన సభ్యులు గ్రహించ గలరు.

స్త్రీ, శిశు సంక్షేమం

ఆసరా లేని, ఆశ్రయం లేని అనాథ స్త్రీలకు అనేక వృత్తుల్లో శిక్షణ, ఉత్పత్తి కార్యకలాపాలు ఒకే చోట ఏర్పాటు చేసే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థ - 'మహిళా ప్రగతి ప్రాంగణాలు' నిర్వహిస్తున్న విషయం గౌరవనీయులయిన సభ్యులకు తెలుసు. 1989-90లో ఇటువంటి ప్రాంగణాలు ఎనిమిది ప్రారంభమైనాయి. మరో పది ప్రాంగణాలు నిర్మాణంలో వున్నాయి. 1990-91లో వీటి నిర్మాణం పూర్తి కావచ్చు. 1990-91లో మరో వాలుగు ప్రాంగణాలు నిర్మించాలని సంకల్పించడం జరిగింది.

వ్యవసాయ కార్మికులూ, తాత్కాలిక కార్మికులూ అయిన గర్భిణీ, బాలింత స్త్రీలకు సహాయ మందించే పథకాన్ని 1990-91లో కొనసాగించడం జరుగుతుంది. ఇందుకోసం ప్రణాళికేతర వ్యయంగా 79 లక్షల రూపాయలూ, ప్రణాళిక కింద 13 లక్షల రూపాయలూ కేటాయిస్తున్నాం.

విద్య

సాంఘిక, ఆర్థిక పరివర్తనకు ప్రధాన సాధనమైన విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. ఉచిత, నిర్బంధ విద్యకు సంబంధించిన రాజ్యాంగ నిర్దేశానికి అనుగుణంగా ప్రాథమిక విద్యను అందరికీ బోధించాలన్న లక్ష్యానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది. ఉద్యోగము చేయుటకు లేక స్వయం ఉపాధికి అవసరమైన ఆధునిక నైపుణ్యాన్ని విద్యార్థులు సంపాదించడానికి అనువుగా, విద్యకూ వృత్తికు వున్న సంబంధాన్ని పటిష్టం చెయ్యాలని కూడా ప్రభుత్వం వాంఛిస్తోంది.

సాధారణ విద్యకు ప్రస్తుత సంవత్సరపు సవరించిన అంచనాల ప్రకారం ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయం కొరకు మొత్తం 950 కోట్ల 8 లక్షల రూపాయలు కేటాయించిన విషయం గౌరవనీయులయిన సభ్యులు గ్రహించ గలరు. 1990-91లో ఈ రంగానికి 995 కోట్ల 33 లక్షల రూపాయలు కేటాయించడం జరుగుతోంది. ప్రస్తుత సంవత్సరపు కేటాయింపులో - జీతాల పెచ్చింపు బకాయిలు చెల్లించడానికి సుమారు వంద కోట్ల రూపాయలు ఖర్చవుతుంది గమక. ఈ రంగానికి వచ్చే సంవత్సరములో 145 కోట్ల రూపాయలు అదికంగా కేటాయించినట్టవు తుంది.

దేశంలో విద్యారంగంలో వెనుకబడిన తొమ్మిది రాష్ట్రాల్లోనూ ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటన్న విషయం విచారకరం. జాతీయ సగటు స్థాయితో పోలిస్తే, మన రాష్ట్రంలో అక్షరాస్యత ఎప్పుడూ తక్కువగానే వుంటోంది. 1981 నాటికి దేశం మొత్తమ్మీద అక్షరాస్యులు 36.23 శాతం వుండగా, మన రాష్ట్రంలో 29.94 శాతం మాత్రమే వున్నారు. ఇలాంటి పరిస్థితులు ఇకముందు కొనసాగడానికి వీల్లేదు. అక్షరాస్యతా స్థాయిని పెంచడానికి నిర్ణీత కాలంలో గట్టి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృఢంగా సంకల్పించింది. అక్షరాస్యత విషయంలో జాతీయ సగటు స్థాయిని అధిగమించేందుకు గాను 1990-91 సంవత్సరంలో రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లోనూ మూడు జిల్లాల్లో గట్టి కృషి జరుగుతుంది. అందర్నీ అక్షరాస్యుల్ని చెయ్యాలన్నదే అంతిమ లక్ష్యం.

మన రాష్ట్రంలో అక్షరాస్యతా స్థాయి చాలా తక్కువగా వున్నప్పటికీ, దాదాపు అన్ని చోట్ల ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేసిన అతి కొద్ది రాష్ట్రాల్లో మనది కూడా ఒకటి. జాతీయ విద్యా పరిశోధన శిక్షణా సమితి నిర్వహించిన 5వ అఖిల భారత విద్యా సర్వే ప్రకారం - రాష్ట్రంలో 99.7 శాతం నివాస ప్రాంతాలకు కిలో మీటరు లోపు దూరంలోనే ప్రాథమిక పాఠశాల వుంది. మన రాష్ట్రంలో అక్షరాస్యతను మెరుగు పరిచేందుకు ఇక ముందు కొత్త పాఠశాలల ఏర్పాటు కంటే, అందర్నీ పాఠశాలల్లో చేర్పించడం, వారు చదువు మానకుండా చూడటం; పాఠశాలల్లో విద్యార్థినీ నాణ్యతనాన్ని మెరుగు పర్చడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సి వుంటుంది.

బ్రిటన్‌కి చెందిన విదేశీ అభివృద్ధి సంస్థ ఆర్థిక సహాయంతో అమలు పరుస్తున్న ప్రాథమిక విద్య పథకం - రాష్ట్రంలో ప్రాథమిక విద్యా ప్రమాణాలు మెరుగు పర్చడానికి దోహదం చేస్తుంది. 3,383 తరగతి గదులూ, 1,104 ఉపాధ్యాయ కేంద్రాలూ నిర్మించడానికి పథకం ఉపకరిస్తుంది. ఇంతే కాకుండా, జాతీయ విద్యా విధానం సూచించిన రీతిలో రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులందరికీ శిశు కేంద్రిత బోధనా పద్ధతులలో (Child - Centred teaching methods) శిక్షణ ఇవ్వడానికి కూడా ఈ పథకం తోడ్పడుతుంది.

1986లో ప్రవేశపెట్టిన జాతీయ విద్య విధానం తర్వాత చేపట్టిన వివిధ కార్యక్రమాలను అంతకు ముందు చేపట్టిన అభ్యుదయ ప్రాథమిక పాఠశాల ప్రయోగంతో విలీన పరిచే వినూత్న కృషి కూడా జరుగుతోంది. ప్రారంభ దశలో 1990-91లో, ప్రతి జిల్లాలోనూ అయిదు ప్రాథమిక పాఠశాలల్లో ఈ నూతన విధానాలు ప్రవేశ పెట్టడం జరుగుతుంది. మహిళలు; షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులు; వెనుకబడిన తరగతులు; ఇతర బలహీన వర్గాల వారందరికీ సమానమైన విద్యావకాశాలు కల్పించే కార్యక్రమానికి కూడా ప్రభుత్వం కట్టుబడి వుంది. గిరిజనుల సమగ్రాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా - గిరిజన ప్రాంతాల్లో గల రెసిడెన్షియల్ పాఠశాలలను పటిష్టం చెయ్యాలని ప్రభుత్వం భావిస్తోంది. 1990-91 సంవత్సరంలో కొత్తగా అయిదు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చెయ్యాలని సంకల్పించడం జరిగింది.

ప్రయోగాత్మకంగా ప్రీ ప్రైమరీ సెక్షన్లు ప్రారంభించడం; ఆనియత విద్యా విధానాన్ని మెరుగుపర్చి పటిష్టం చెయ్యడం; సర్వీసులో వున్న ప్రాథమిక పాఠశాల్లో పాధ్యాయులకు విస్తృతంగా శిక్షణ ఇవ్వడం ద్వారా జిల్లా విద్యా శిక్షణా సంస్థలను ఉపయోగంలోకి తేవడం; విద్యార్థి - ఉపాధ్యాయ నిష్పత్తిని మెరుగు పర్చడానికి గాను ప్రయిమరీ, అప్పర్ ప్రయిమరీ పాఠశాలల్లో అదనపు SGBT ఉపాధ్యాయుల భర్తీలనూ నియామకం; ప్రాథమిక పాఠశాలల్లో షెడ్యూల్డు కులాల బాలికలు ఎక్కువగా చేరుటకుమన్నూ, వారు చదువు మానకుండా ఉండుటకుమన్నూ, ప్రయోగాత్మక పద్ధతిపై వారికి ప్రోత్సాహాలు కల్పించడం; రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణా సమితి కార్యక్రమాలను గుణాత్మకంగా మెరుగు పర్చడం; క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలను గట్టిగా పరిశీలించడం - ఇవీ, పాఠశాల విద్యా రంగంలో చేపట్ట దలిచిన ఇతర ప్రధాన కార్యక్రమాలు.

1988-89 సంవత్సరంలో ప్రారంభించిన వంద ఉర్దూ మీడియం ప్రయిమరీ పాఠశాలలకు అదనంగా ఉపాధ్యాయుల్ని ఇవ్వాలని కూడా ప్రభుత్వం సంకల్పించింది.

ప్రభుత్వం నిర్వహించే అక్షరాస్యతా పథకాల అమల్లో స్వచ్ఛంద సంస్థలు; ఉపాధ్యాయులు; విద్యార్థులు; కార్మిక సంఘాలూ మున్నగు వివిధ వర్గాల వారికి ప్రమేయం కల్పించడం ద్వారా జాతీయ అక్షరాస్యతా పథకాన్ని కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 1990 సంవత్సరాన్ని అంతర్జాతీయ అక్షరాస్యతా సంవత్సరంగా ప్రకటించింది. ఈ సందర్భంగా నిరక్షరాస్యతా నిర్మూలనకు ప్రాంతీయ పరమైన ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించడం జరుగుతోంది. జన శిక్షణ నిలయాల ద్వారా అక్షరాస్యులైన వారి కోసం చేపట్టే కార్యక్రమాలను మరింత అధికం చెయ్యడం జరుగుతుంది.

వైద్య, ఆరోగ్య రక్షణ

ప్రాథమిక ఆరోగ్య రక్షణ:

2000 సంవత్సరం నాటికి అందరికీ వైద్య సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్య సాధనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి వుంది. ఇందుకనుగుణంగా మైదాన ప్రాంతాల్లో ప్రతి 30 వేల జనాభాకూ, గిరిజన, కొండ ప్రాంతాల్లో ప్రతి 20 వేల జనాభాకూ ఒకటి చొప్పున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలూ, మైదాన ప్రాంతాల్లో ప్రతి 5 వేల జనాభాకూ, గిరిజన, కొండ ప్రాంతాల్లో ప్రతి 3 వేల జనాభాకూ ఒకటి చొప్పున ఉప కేంద్రాలూ నెలకొల్పాలని నిర్ణయించడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో 1243 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 190 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 8327 ఉప కేంద్రాలూ వున్నాయి. 1990-91 బడ్జెట్‌లో కొత్తగా 60 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పడానికీ, 20 కొత్త సామాజిక ఆరోగ్య కేంద్రాలను 30 పడకలు గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుగా మార్చడానికీ అవసరమైన కేటాయింపులు జరిగాయి.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ తాలూకా ఆస్పత్రుల్లోనూ ఖాళీగా వున్న డాక్టర్ల పోస్టులు భర్తీ చెయ్యడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే అనేక ఖాళీలను భర్తీ చెయ్యడం జరిగింది. మిగతా ఖాళీలను కూడా 1990 జూన్ నాటికి భర్తీ చెయ్యగలమన్న నమ్మకం ప్రభుత్వానికుంది.

పాఠశాల ఆరోగ్య కార్యక్రమం:

1985 నుంచీ రాష్ట్ర మంతటా పాఠశాల ఆరోగ్య కార్యక్రమాన్ని అమలు పర్చడం జరుగుతోంది. రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని అమలు పర్చడానికి గాను అయిదేళ్లలో సుమారు 15 కోట్ల రూపాయల సహాయం చెయ్యడానికి బ్రిటన్‌కి చెందిన విదేశీ అభివృద్ధి సంస్థ అంగీకరించింది. షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులకు చెందిన అప్పర్ ప్రయిమరీ పాఠశాలల విద్యార్థుల ప్రయోజనం కోసం 1989-90లో ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ పథకం ప్రకారం బడి పిల్లలకు పోషకాహారం సరఫరా చెయ్యడం; చిన్న చిన్న వ్యాధులకు చికిత్స చెయ్యడం జరుగుతుంది. పాఠశాల ఆరోగ్య కార్యక్రమాన్ని 1990-91లో కూడా కొనసాగించడం జరుగుతుంది.

కుటుంబ సంక్షేమ కార్యక్రమం:

కుటుంబ నియంత్రణ; మాతా శిశు ఆరోగ్య రక్షణ; త్రాయి నిరోధక కార్యక్రమం; ఓరల్ రీ హైడ్రేషన్ చికిత్

బడ్జెట్ విహంగావలోకనం

వివరాలు	1988-89 ఖాతా	1989-90 బడ్జెట్ అంచనాలు	1989-90 సవరించిన అంచనాలు	1990-91 బడ్జెట్ అంచనాలు
1	2	3	4	5
ఎ. ప్రారంభనిల్వ	3,54.58	(-)45,97.20	(-)33,19.67	(-)136,42.84
బి. రెవిన్యూపద్దులోరాబడి,ఖర్చు:				
(1)రెవెన్యూ	4279,02.87	4511,77.79	4504,40.64	4914,29.26
(2) ఖర్చు	4245,72.41	4658,05.57	4861,50.48	5239,30.05
(3) మిగులు(+)లేదా ఖర్చు(-)	(+)3330.46	(-)146,27.78	(-)357,09.84	(-)325,00.79
సి. రెవెన్యూఖాతాకు వెలుపల లావాదేవీలు:				
(1) వసూళ్లు:				
(ఎ) బహిరంగవిపణిరుణాలు	225,80.54-	245,18.00	245,18.00	264,70.00
(బి) లెక్కకు అందిన బకాయిలు	520.00	400,00.00	...	100,00.00
(సి) భారతప్రభుత్వంనుండి రుణాలు	508,14.90	562,31.14	702,90.88	703,07.98
(డి) ఇతరరుణాలు	17,22.63	37,89.43	35,77.54	38,68.56
(ఇ) డిపాజిట్ లావాదేవీలు	119,34.21	9481.95	222,97.26	264,55.20
(ఎఫ్) మణాలు, అడ్వాన్సులు	35,11.24	45,79.01	55,87.85	51,49.27
(జి) అంతర్రాష్ట్రపరిష్కారాలు(నికరం)	0.10	...	...	...
(హెచ్) కంటింజెన్సీ నిధి(నికరం)	136.28	...	...	...
మొత్తం వసూళ్లు	912,19.89	1385,99.53	1262,71.53	1422,51.01
(2) చెల్లింపులు:				
(ఎ) పెట్టుబడివ్యయం(నికరం)	500,59.93	526,49.35	439,38.13	504,20.08
(బి)(i)పౌరసుఖాలుచెల్లింపు	23,25.57	25,15.79	25,15.79	1,50.02
(ii)లెక్కకు అందిన బకాయిలు	520.00	400,00.00	...	100,00.00
(iii)భారతప్రభుత్వంనుండిరుణాలు	205,42.00	219,11.79	223,11.44	177,22.07
(iv)ఇతర రుణాలు	8,08.67	9,41.77	9,28.69	10,24.62
(సి) రుణాలు మరియు అడ్వాన్సులు	239,68.43	243,95.25	311,90.81	364,46.82
మొత్తం చెల్లింపులు	982,24.60	1424,13.95	1008,84.86	1157,63.61
(3) మిగులు(+)లేక లోటు(-)రెవెన్యూ ఖాతా వెలుపలిలావాదేవీలు	(-)70,04.71	(-)38,14.42	253,86.67	264,87.40
(డి) ముగింపు నిల్వ	(-)33,19.67	(-)230,39.40	(-)136,42.84	(-)196,56.23



'తెలుగుదేశం' నాయకుడు శ్రీ మాధవరెడ్డి మృతదేహంపై పుష్పగుచ్ఛాలు వుంచి తుది వీడ్కోలు చెబుతున్న శ్రీ ఎన్.టి. రామారావు, శ్రీ పి. ఉపేంద్ర

రాజ్యసభ నుండి తమిళ సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, మార్చి 16: రాజ్యసభలో తమిళనాడుకు చెందిన ప్రతిపక్షసభ్యులు గురువారం కొన్ని అంశాలు ప్రస్తావించేందుకు సభ డిప్యూటీ చైర్మన్ నజ్మా హెప్తుల్లా నిరాకరించడంతో వారు సభ నుండి వాకౌట్ చేశారు.

కాశ్మీర్ పరిస్థితిపై ప్రత్యేకచర్చ జరిపేందుకు సభ బుధవారం ప్రశ్నోత్తరాల సమయం కోల్పోయిందని, ప్రశ్న సమయం ముగిసిన తర్వాత దానిని తిరిగి చేపట్టాలని భావిస్తున్నట్లు హెప్తుల్లా చెప్పారు.

కాంగ్రెస్(ఐ) సభ్యులు జయంతి నటరాజన్, వి.నారాయణస్వామి, ఎస్.కె.టి రామచంద్రన్ తమ అంశాలు ప్రస్తావించాలని పట్టుబట్టారు. ఇదిలావుండగా ఎఐఎంకె నాయకుడు జి.స్వామినాథన్ మరొక అంశాన్ని లేవనెత్తారు. జనతా పార్టి సభ్యుడు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆయన అంశాన్ని వినాలని కోరారు.

అయితే ఇవేవి రికార్డుకెక్కదని, కాశ్మీర్ చర్చ కొనసాగాలని శ్రీమతి హెప్తుల్లా ప్రకటించారు. ఇందుకు నిరసనగా సభ్యులు వాకవుట్ చేశారు.

జర్నలిస్టును ఉరితీసిన ఇరాక్

వికోసియా (సైప్రస్), మార్చి 16: ఇరాక్ నేడు ఒక జర్నలిస్టును పొట్టన పెట్టుకుంది. సరైన సాక్ష్యాధారాలు లేకుండా, న్యాయమైన విచారణ జరగకుండా ఫార్డాద్ బాతోష్ నేడు



ఉరికంబం ఎక్కారు. జర్నలిస్టులకు ఇది విషాదకరమైన రోజు.

ఫార్డాద్ బాతోష్ అనే విలేకరిని గురువారం ఉదయం ఉరితీసినట్లు ఇరాక్ వార్తా సంస్థ వెల్లడించింది. ఇజ్రాయిల్, బ్రిటన్‌లకు గూఢచారిగా పని చేస్తున్నాడనే ఆరోపణలకు సంబంధించి ఫార్డాద్ బాతోష్‌పై ఇరాక్ మిలిటరి కోర్టు గత వారం మరణశిక్ష విధించింది. మరణశిక్ష అమలును నివారించడానికి మధ్యవర్తులు ఎంత ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది.

లండన్‌లో "అబ్జర్వర్" పత్రిక జర్నలిస్టు ఫార్డాద్‌పై ఇరాక్ మిలిటరి కోర్టు శనివారం నాడు ఈ శిక్షను విధించింది.

భాగ్దాద్ దక్షిణదిశలో వున్న సైనిక సముదాయంలో 700 మంది మృతికి దారితీసిన పేలుడుకు సంబంధించి ఫార్డాద్ కూపీలు లాగాడని ఆయనపై గూఢచారి కేసు నమోదు చేశారు.

ఆయనతోపాటు ఒక బ్రిటిష్ నర్సు దాష్టీ పాసిష్‌కి కూడా 15 సంవత్సరాల జైలుశిక్ష విధించారు. మరో ముద్దాయికి పదేళ్లు జైలు శిక్ష విధించారు.

తాంత్రిక ప్రపంచంలో తల్లడిల్లుతున్న పిల్లలు

లండన్, మార్చి 16: బ్రిటన్‌లో అయిదేళ్లలోపు పసిపిల్లలు కూడా దుష్టతాంత్రిక విధానాలకు బలైపోతున్నారు. వారిపై లైంగిక అత్యాచారాలు కూడా మితిమీరిపోతున్నాయి.

పిల్లలపట్ల క్రూరంగా వ్యవహరించడాన్ని నివారించడానికి కృషి చేస్తున్న ఒకసంస్థ యీ వివరాలను వెలుగులోకి తెచ్చింది.

మాదకద్రవ్యాలు, జంతుబలులు, మూత్ర రక్తపానాలతో కూడిన దుష్ట తాంత్రిక విధానాలకు యీ పిల్లలు బలవుతున్నారని, వారిని ఆయా కార్యకలాపాలలో వినియోగించుకుంటున్నారని ఆ సంస్థ తెలిపింది. పైగా యీ విషయాలను బయటపెడితే చంపుతామని బెదరిస్తున్నారని ఆ సంస్థ డైరెక్టర్ జిమ్‌హార్డింగ్ తెలిపారు.

ఈ తాంత్రిక విధానాల్లో జంతువులను హింసించడం, బలిచేయడం సాధారణమని, దానితోడు పిల్లలకు మద్యం, మాదకద్రవ్యాలు యివ్వడం, వారి ఎదుటనే లైంగిక చర్యలకు దిగడం విపరీతంగా వుందని ఆయన వివరించారు.

ఈ విషవలయంలో సమాజంలోని అన్ని వర్గాలవారూ పాలుపంచుకుంటున్నారని ఆయన చెప్పారు.

ఇక చిన్నపిల్లలను లైంగిక చర్యలకు ప్రేరేపించడానికి వారి వయస్సు వారి "కామ" కలాపాల చిత్రాలతోవున్న అశ్లీల సాహిత్యాన్ని వినియోగిస్తున్నారని ఆయన చెప్పారు.

వీటిలో చాలా వివరాలు పిల్లలే చెప్పారని, మరికొన్ని వివరాలు కొందరు పెద్దలు తాము వయస్సుల్లో వుండగా ఎదురైన అనుభవాలుగా వివరించారని ఆయన తెలిపారు.

ఈ తాంత్రిక విధానాలలో నియోజితులైన పిల్లలు కొందరిని యీ సంస్థకు చెందిన ఏడు బృందాలు పట్టుకొన్నాయి, ఇంగ్లండ్ అంతటా 66 బృందాలు పిల్లల సంరక్షణకోసం పనిచేస్తున్నాయి. వీటిలో 14 బృందాలకు యిలాంటి ఫిర్యాదులు అందాయి.

ఈ ఘోరాలకు కొన్ని ఉదాహరణలు యివిగో- ఏడేళ్ల బాలికను ఆమె తండ్రి మానభంగం చేశాడు. తరువాత ఆమె అన్న తండ్రిని అనుసరించాడు. 22 ఏళ్ల తల్లి ఒకతె తన కూతురిపై అఘాయిత్యానికి పాల్పడింది. ఒక తండ్రి తన తొమ్మిదేళ్ల కొడుకును గాయపరచి, ఆగాయాలలో ఉప్పుచల్లాడు. అయిదేళ్ల కూతురిపై కూడా ఆ తండ్రి యీ అఘాయిత్యం చేశాడు. అతడి భార్య యీ కార్యక్రమంలో సహకరించింది.

మొత్తం 5204 కేసులలో పిల్లలపై శారీరక హింస, 3680 కేసులలో లైంగిక హింససాగినట్లు ఫిర్యాదులు అందాయి. ఈ పిల్లలలో 17814 మంది అయిదేళ్ల లోపు వారుకాగా మిగిలిన వారు అయిదు మండి తొమ్మిదేళ్లలోపువారే!!.

ఉచిత కరాటేశిక్షణ

హైదరాబాద్, మార్చి 16: ఆనంద్స్ కరాటే సెంటర్ ఆధ్వర్యంలో ప్రముఖ బ్లాక్‌బెల్ట్ గ్రహీత సిహాన్ వి. ఆనంద్‌గౌడ్ ఈనెల 24వ తేదీనుండి యువతీ యువకులకు, బాలబాలికలకు వేసవి ఉచిత కరాటే తరగతులు నిర్వహిస్తారు.

కలర్ ట్యూబ్ ప్రాజెక్టుకు అనుమతివ్వండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16: రాష్ట్రంలో నెలకొల్పనున్న కలర్ పిక్చర్‌ట్యూబ్ ప్రాజెక్టుకు వెంటనే అనుమతి ఇవ్వవలసిందిగా ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌ను కోరుతూ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రిచెన్నారెడ్డి ఒక లేఖ రాశారు.

కేంద్ర మంత్రివర్గం ఈ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వకుండా ఉత్తరప్రదేశ్‌లో రెండు, పంజాబ్‌లో ఒక కలర్ పిక్చర్ ట్యూబ్ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చిందని, 1988 సెప్టెంబర్ నెలలో ఎలక్ట్రానిక్స్ కమీషన్ చేత క్లియరెన్స్ పొందిన రాష్ట్ర కలర్ పిక్చర్‌ట్యూబ్ అనుమతిని ఇవ్వకపోవడం శోచనీయమని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఈ ప్రాజెక్టు పూర్తయితే ఏటా 5 లక్షల కలర్‌పిక్చర్ ట్యూబులు ఉత్పత్తి చేయగలమని, ప్రాజెక్టు స్థాపనకు రూ. 150 కోట్లు ఖర్చుకాగలవని ముఖ్యమంత్రి వివరించారు.

ఈ కలర్‌ట్యూబ్ కర్మాగారానికి పిలిప్స్ ఆప్ హాలండ్ కంపెనీ వారు సాంకేతిక పరిజ్ఞానం అందివ్వడానికి సిద్ధంగా వున్నారని, ప్రాజెక్టులో 40 శాతం పెట్టుబడిపెట్టడానికి ప్రవాస-భారతీయులు సంసిద్ధత వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి రాసిన నుదీర్ఘలేఖలో వివరించారు.

విజయవాడ సమీపంలో ఈ ప్రాజెక్టును నెలకొల్పడానికి అనువైనస్థలం కూడా వుందని, ఆ స్థలంలో టీలు సరఫరా చేయడానికి రవాణా సౌకర్యం కూడా వుందని ఆయన అన్నారు.

ఇన్ని వసతులు వున్న కలర్‌ట్యూబ్ ప్రాజెక్టుకు వెంటనే కేంద్రప్రభుత్వం అనుమతిని ఇవ్వాలని ముఖ్యమంత్రి తన లేఖలో కోరారు.



"2000 సంవత్సరంనాటికి ప్రాణికోటి మనుగడ" అనే అంశంపై శుక్రవారం ప్రారంభమైన సదస్సులో ప్రసంగిస్తున్న అణుఇంధన సంఘం మాజీచైర్మన్ డాక్టర్. శ్రీనివాసన్

బ్రహ్మానందం కిడ్నాపర్లకు నక్సలైట్ల 'అరగుండు' శిక్ష

సంగారెడ్డి, మార్చి 16: మెదక్‌జిల్లా చేములఘాట్‌లో గురువారం నాడు పీపుల్స్‌వార్ గ్రూపుకు చెందిన చంద్రన్న మరి కొందరు తీవ్రవాదులు ఆరుగురి వ్యక్తులను తీసుకువచ్చి ప్రజాకోర్టులో వారి తలలుసగం గొరిగి, ఊరేగించినట్లు జిల్లా సువరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ సాంబశివరావు తెలియచేశారు. ఆరుగురు వ్యక్తులను తీవ్రవాదులు నిర్బంధించి వారిని గజ్వేలుకు లారీలో తీసుకువచ్చినట్లు, ఈ సంఘటన ముగిసిన తరువాత తీవ్రవాదులు అరుగురిని అక్కడే వదిలేసి, సిద్దిపేటవైపు అదే లారీలో వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు.

ఈ శిక్షను గురి అయిన ఆరుగురు వ్యక్తులు మరికొందరు కలసి, మూడు రోజుల క్రిందట సండెనపల్లికి చెందిన బ్రహ్మానందం అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి తీసుకువెళ్లినందుకు ఈ ఆరుగురికి పీపుల్స్‌వార్ తీవ్రవాదులు ప్రజాకోర్టులో ఈ సంఘటనకు పాల్పడినట్లు తెలిసింది.

నర్సాపూర్ బంధ్

ఈ నెల 14 న మెదక్ జిల్లా నర్సాపూర్‌లో పీపుల్స్‌వార్ గ్రూపు తీవ్రవాదులు ఇచ్చిన పిలుపు మేరకు బంద్ పాటించారు. నర్సాపూర్‌తో పాటు తాడిపల్లి, శివంపేట, దౌలతాబాద్‌లలో కూడా బంద్ జరిగింది.

ఇటీవల నిజామాబాద్ జిల్లాలో జరిగిన పోలీసుకాల్పులకు నిరసనగా ఈ బంద్ నిర్వహించినట్లు, బంద్ నిర్వాహకులు తెలిపారు.

బంద్ ఫలితంగా కార్యాలయాలు, పాఠశాలలు, బ్యాంకులు మూసివేశారు. వాహనాల రాకపోకలు స్తంభించాయి. బంద్‌ఫలితంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా ఎ.యస్.పి. శ్రీ కుమార్ తెలిపారు. బంద్ ప్రాంతాలను పోలీసు అధికారులు పర్యవేక్షించారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు 89వ జయంతి సందర్భంగా శుక్రవారం అమరజీవి విగ్రహానికి నివాళులర్పిస్తున్న రాష్ట్రమంత్రి శ్రీ వి. హన్మంతరావు, నగరమేయర్ శ్రీ జుల్ఫికర్ అలీ



అత్యున్నత ఆనందంలో జీవిత మాధుర్యాన్ని అనుభవించండి

వివాహానికి ముందుతరువాత ఎప్పుడైనా పీరియడ్స్ నిర్వక్తతను పొందుతుంటే

డా.ఎం.వై. ఖాన్ 40 సంవత్సరముల అనుభవముగల డా. ఎం.వై. ఖాన్ డా.ఎం. సందూ

మరియు 50 సంవత్సరముల అనుభవముగల డా.ఎం.ఎ. సందూ (గవర్నమెంట్ రిటైర్డ్)

వీరిని తక్షణం సంప్రదించండి. సరాల బలహీనతకుకూడా డా.ఎం.ఎ. సందూను సంప్రదించండి. ఇంకా వార్ధక్యం, వీర్యశక్తి, నిత్తువ తగ్గిపోవుట, ఇతర రీప్రక్షాల సుఖవ్యాధులకు ఎలక్ట్రిక్ మిషన్ మరియు 'పట్టీ' (Patty)కి ప్రత్యేక చికిత్స పొందండి. ఇక చింతలేని సంపూర్ణ వైవాహిక ఆనందాన్ని అనుభవించండి. సంప్రదించు వేళలు: ఉ.గం. 9.00 నుండి గం. 1.00 వరకు మరియు సా. గం. 4.00 నుండి 9.00గం.వరకు.

నవీన క్లినిక్ నాంపల్లి ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా, మజ్జారోంకా అడ్డా, హైదరాబాద్ (Khan & sons)

నేడే చూడండి! నేడే చూడండి!!



నేటినుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

సంధ్య35ఎంఎం ఎ/సి, హైదరాబాద్, 11.15, 2.00, 6.00, 9.00 మనోహర్ ఎ/సి, సికిందరాబాద్, 11.45, 2.45, 6.45, 9.45, మీరా థియేటర్ ఎ/సి, ఖైరతాబాద్, 11.00, 2.00, 6.00, 9.00, కోణార్క్-70-ఎంఎం ఎ/సి, దిల్‌షుక్‌నగర్, 12.00, 2.45, 6.45, 9.45 శాంతి ఎ/సి నారాయణగూడా, ఉదయం 10.30 గం.లకు,అశోక్ ఎ/సి, హనుమకొండ, రామయ్య చిత్రమందిర్ వరంగల్, రామవమహాల్ ఖమ్మం.

శ్రీ వెంకటేశ పిక్చర్స్

ఆకాశవాణి 17-3-1990 శనివారం

హైదరాబాద్ 'ఎ'

ఉ. 5.55	వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గేయం
6.10	భక్తిరంజని
7.00	జ్యోతిపథం
7.15	ఉదయతరంగిణి
మ. 2.30	బాలానందం
రా. 8.15	బామ్మగారి బ్రహ్మచ్రుం-నాటిక
8.30	విజ్ఞానవేదిక
9.30	జాతీయసంగీత కార్యక్రమం
11.10	వాతావరణసూచన

హైదరాబాద్ 'బి'

ఉ. 6.30	వందేమాతరం, మంగళధ్వని,
7.45	ప్రభాకరాచారి-లలితసంగీతం
8.00	యువవాణి(తెలుగు)
8.25	యువవాణి(హిందీ)
మ. 2.30	కన్నడకార్యక్రమం
సా. 5.30	ఉర్దూకార్యక్రమాలు
6.15	క్రీడారంగం
6.45	ఎస్.దేవనాయకి-గాత్రసంగీతం
7.45	జి.అనంతపద్మనాభరావు మృదంగం
9.30	రైతేసమాచారం, నయీరంగ్-ఉర్దూకార్యక్రమాలు
10.30	వాతావరణసూచన

టి.వి. 17-3-1990 శనివారం

ఉ. 6.00	ఉన్నతవిద్యా కార్యక్రమాలు
7.00	ఉదయంప్రసారాలు
9.00	పాఠశాలస్కూల్
మ. 12.00	ఉన్నతవిద్యా కార్యక్రమాలు
1.00	మిక్చర్
1.30	చాలలచలనచిత్రం
2.30	నేషనల్ బాలే ఫెస్టివల్
సా. 5.00	బాలమందిరం
5.30	తెలుగుచలనచిత్రం
7.30	వార్తలు
7.45	చలనచిత్రం తరువాయిభాగం
8.10	వాణిజ్యకార్యక్రమం

జాతీయకార్యక్రమాలు

8.40	సమాచార్
9.00	తెనాలిరామ-సీరియల్
9.30	ది న్యూస్
9.50	పెరిఫిరిడ్